

# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

చిత్తూరు తిరుపతి

మంగళవారం 26 ఆగస్టు 2025



# వ్యర్థాలతో అనర్థాలు

ఇష్టారాజ్యంగా బయోవ్యర్థాల నిర్వహణ ● చెత్తలోకి కాలం చెల్లిన మందులు

ప్రజారోగ్యానికి ముప్పు



**చెత్తలోకి కాలం చెల్లిన మందులు ● నిబంధనలు పాటించని వైద్యశాలలు ● కొరవడిన ఆరోగ్యశాఖ పర్యవేక్షణ**

వైద్యశాలల నుంచి వచ్చే వ్యర్థాలు కొత్త సమస్యలు తీసుకొస్తున్నాయి. వీటిని సక్రమంగా నిర్వీర్యం చేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరి స్తుండడం తో ప్రజారోగ్యాన్ని, పర్యావరణాన్ని దెబ్బతీస్తున్నాయి. కొన్ని ఆస్పత్రులు రోగుల నుంచి వెలువడే ఫ్లూయిడ్స్ ఎలాంటి సీవరేజీ ట్రీట్మెంట్ చేయకుండానే డ్రైనేజీలోకి వదులుతున్నారు. 200 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రతల్లో నిర్వీర్యం చేయాల్సిన మందులు డంపింగ్ యార్డుల్లో కుళ్లిపోతుండటంతో అనేక దుష్పరిణామాలు ఎదురవుతున్నాయి. వాతావరణం, జలాలు, కలుషితమవడంతో అనారోగ్యాలు ప్రబలుతున్నాయి. హైపటైటిస్ వంటి వ్యాధులు విజృంభిస్తున్నాయి. యాంట బయోటిక్స్ మందులు కుళ్లిపోవడం వల్ల ఆ వ్యర్థాల నుంచి కొత్తరకం బ్యాక్టీరియా పుట్టుకొ స్తోంది. దీనివల్ల కొత్తరకం జబ్బులు సోకుతున్నాయి. మందులు చెత్త కుప్పల్లో కుళ్లిపోవడం వల్ల వాయుకాలుష్యం పెరిగి, గాలి ద్వారా వ్యాప్తిచెందే జబ్బుల ప్రభావం పెరుగుతోంది. భూగర్భ జలాలు విషతుల్యమై ఈ నీటిని తాగడం వల్ల మనుషులతో పాటు జంతువులకు కూడా మూత్రపిండాలు,కాలేయ సమస్యలు,హెపటైటిస్-బి వంటి జబ్బులు వస్తున్నాయి.

వి.కోట మేజర్ న్యూస్... 5 లో..



## పిజిఆర్ఎస్‌కు 321 అర్జీలు

పీజీఆర్ఎస్‌లో వచ్చిన ఆర్జీలకు తక్షణ పరిష్కారం చూపాలి

విభిన్న ప్రతిభా వంతులు, వయోవృద్ధుల పెన్షన్ల కొరకు ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు

జిల్లా కలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్

వివరాలు 4లో..



## పిజిఆర్ఎస్‌కు 359 వినతులు

అర్జీల పరిష్కారంలో నిర్లక్ష్యం వద్దు

జాయింట్ కలెక్టర్ జి.విద్యాదరి

2 లో..

**చిత్తూరు కలెక్టరేట్ మేజర్ న్యూస్ :** ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి వచ్చిన వినుతల పరిష్కారంలో నిర్లక్ష్యం వహించరాదని జాయింట్ కలెక్టర్ జి.విద్యాదరి సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం స్థానిక కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో నిర్వహించిన పి.జి.ఆర్.యస్ కార్యక్రమంలో వివిధ సమస్యలపై ప్రజలు అందజేసిన 359 అర్జీలను జాయింట్ కలెక్టర్ జి.విద్యాదరి స్వీకరించారు.



## ఉత్సాహభరితంగా క్రీడా పోటీలు

వివరాలు 8లో

బాక్సింగ్ పోటీలను ప్రారంభించిన జిల్లా కలెక్టర్ ఎస్.వెంకటేశ్వర్

క్రీడా పోటీలను పర్యవేక్షించిన కలెక్టర్, శాప్‌చైర్మన్ రవినాయుడు

## చెరువులో అక్రమ నిర్మాణంపై చర్యలు తప్పవు..

సూర్య ఎఫెక్ట్

తహసీల్దార్ చంద్రశేఖర్‌రెడ్డి

4 లో

సూర్య కథనంతో హోటల్ నిర్వాహకులకు నోటీసులు


సూర్య చిత్తూరు తిరుపతి

చెరువులో హోటల్!..



2 లో

గంజాయి అక్రమరవాణా కేసులో

## ఇరువురి అరెస్టు

# జనం మెచ్చిన నేత శాంతారామ్‌రావు పవార్



**కాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి పట్టణం ది స్కూల్ ఆవరణలో శాంతా రామ్ రావు కాంస్య విగ్రహం వద్ద ఆయన జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆయన కుమార్తె డాక్టర్ అర్చన జె. పవార్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వక్తలు మాట్లాడుతూ అందరి అభిమాన రాజకీయ నాయకుడిగా, జనం మెచ్చిన నేతగా, అన్ని వర్గాల ప్రజల మన్ననలు పొందారని అన్నారు. ఎందరికో రాజకీయ పాటవాలు నేర్పి, రాజకీయాలకు సరికొత్త నిర్వచనం చూపిన వ్యక్తి అని అన్నారు. శాంతా రామ్ రావు పవార్ ఇప్పుడు మన మధ్య లేకపోయినా, వారి జ్ఞాపకాలు మాత్రం పదిలం అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పీవీఆర్ గ్రూపు డైరెక్టర్లు జనార్దన్ రావు జె. పవార్, ముకుంద రావు జె.పవార్, దయా రామ్ ఎం. పవార్, శివశంకర్ రావు వి. పవార్, పడోల్కర్ మహేశ్వర్ రావు, సదా రామ్ , సత్య నారాయణ, హెచ్ బాబు, దొర నాయుడు, టైలర్ రాము, నారాయణ, వేంకటేశ్వర రావు, ది స్కూల్ సిబ్బంది పాల్గొన్నారు.

## పిజిఆర్ఎస్‌కు 359 వినతులు

### మొదటిపేజీ తరువాయి

జాయింట్ కలెక్టర్ వారితో పాటు ట్రైనీ కలెక్టర్ నరేంద్ర పాడేల్ ప్రజల నుంచి అర్జీ స్వీకరించే కార్యక్రమంలో డిఆర్ఓ కె.మోహన్ కుమార్, ఆర్డీవో శ్రీనివాసులు, డిప్యూటీ కలెక్టర్ విజయలక్ష్మి, డిప్యూటీ కలెక్టర్ కుసుమ కుమారి వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు. ఈ సంధర్బంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంకు అధిక ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక లో వచ్చిన అర్జీలను సంబంధిత అధికారులు అర్జీలను క్షుణ్ణంగా పరిశీలించి నిర్దిష్ట కాల పరిమితులో పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అర్జీదారు సంతృప్తి చెందేలా వేగంగా పరిష్కరించినప్పుడే అధికారులపైవిశ్వాసం కలుగుతుందన్నారు

## గంజాయి అక్రమ రవాణా కేసులో ఇద్దరు అరెస్ట్

### ఒకటిన్నర కేజీ గంజాయి స్వాధీనం

**చిత్తూరు ప్రతినిధి మేజర్ న్యూస్:** గంజాయి అక్రమ రవాణా కేసులో ఇద్దరిని అరెస్ట్ చేసి ఒకటిన్నర కేజీ గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు టూ టౌన్ సీఐ నెట్టికంటయ్య తెలిపారు. సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గంజాయి రవాణాపై తమకు అందిన సమాచారం మేరకు చిత్తూరుకు చెందిన గణేష్ లోకేష్లను చెన్నై బెంగళూరు రోడ్డు శృతి మిల్క్ ఫ్యాక్టరీ వద్ద అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. వీరి వద్దనుండి ఒకటిన్నర కిలోల గంజాయిని స్వాధీనం చేసుకోవడం జరిగిందని ఈ కేసులో ఏ వన్ ముద్దాయి హేమంత్ పరారీలో ఉన్నట్లు చెప్పారు ఏ వన్ ముద్దాయిని త్వరలో అరెస్ట్ చేయనున్నట్లు తెలిపారు. గంజాయి అక్రమ రవాణా, విక్రయాలకు సంబంధించిన సమాచారాన్ని పోలీసులకు తెలియజేయాలని కోరారు.

# జి-3045 రాష్ట్ర కమిటీ సభ్యుడిగా గుణశేఖర్



**తిరుపతిసిటీ, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ ఎలక్ట్రిసిటీ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ అసోసియేషన్(ఏపీఇసిఇ ఏ జి-3045) రాష్ట్ర కమిటీ సభ్యుడిగా తిరుపతి జిల్లా నుండి టి.గుణశేఖర్ ను నియమించినట్లు అసోసియేషన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఎం.సుధాకర్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. కార్మికుల సంక్షేమం కోసం అహర్నిశలు కష్టపడే తత్వం,ప్రమాదాలు జరిగినప్పుడు కార్మికులను ఆసుపత్రిలో చేర్చి ఆదుకోవడం, కార్మికులకు భరోసా కల్పిస్తున్నందున గుణశేఖర్ ను రాష్ట్ర కమిటీలోకి తీసుకోవడం జరిగిందని సుధాకర్ వివరించారు.తన పనితీరును గుర్తించి రాష్ట్ర కమిటీలోకి తీసుకున్నందుకు రాష్ట్ర కమిటీ నాయకులకు ధన్యవాదాలు తెలుపుతున్నానని గుణశేఖర్ అన్నారు.తనపై నమ్మకం ఉంచి ఇంతటి గొప్ప బాధ్యతను అప్పగించినందుకు వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా అసోసియేషన్ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని ఆయన స్పష్టం చేశారు.

## శ్రీ కొండమల్లీశ్వర స్వామికి ప్రత్యేక పూజలు



**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** మండలంలోని మాంబేడు పంచాయితీ డిఆర్ అండ్ కండ్రిగ సమీపంలోని అరుణగిరి క్షేత్రంలో వెలసి ఉన్న శ్రీ జ్ఞాన ప్రసూనాంబ సమేత శ్రీ కొండ మల్లీ శ్వర స్వామికి ప్రత్యేక పూజలు చేశారు. సోమవారం శ్రీ కొండమల్లీశ్వర స్వామిని ప్రత్యేకంగా అలం కరించారు. స్వామివారికి అభిషేక పూజలు చేశారు. భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం అక్కడే ఉన్న పంచముఖ ఆంజనేయ స్వామిని భక్తులు దర్శించుకున్నారు. కార్యనిర్వహకులు భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమం జరిగింది. అన్నమయ్య కీర్తనలతో భక్తులను అలరింపజేశారు.

# శ్రీవారి సేవలో కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి



**తిరుమల, మేజర్‌న్యూస్:** తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి దర్శించుకున్నారు. సోమవారం ఉదయం శ్రీవారి సుప్రభాత సేవలో కుటుంబ సభ్యులతో కలిసి పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. దర్శన అనంతరం రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం అందించగా.. ఆలయ అధికారులు శ్రీవారి తీర్థ ప్రసాదాలు అందజేసి పట్టువస్త్రంతో సత్కరించారు. అనంతరం ఆలయం వెలుపల మీడియాతో మాట్లాడుతూ..స్వామివారిని కుటుంబ సమేతంగా దర్శించుకోవడం చాలా సంతోషంగా ఉందని...ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని అలాగే... పేహేల్గం సంఘటన తర్వాత ఆపరేషన్ సింధూర్ తో మన దేశ సైనికులు వీరోచిత పోరాటంతో ఉగ్రవాదులని మట్టికరిపించి దేశ ప్రతిష్ఠని పెంచారన్నారు. వారికి శ్రీవారి అస్సిసులు ఎల్లప్పుడూ ఉండాలని కోరుకున్నట్టు తెలిపారు.

## తిరుమలలో శాస్త్రోక్తంగా శ్రీ వరాహస్వామి జయంతి



**తిరుమల, మేజర్ న్యూస్:** ఆదివరాహక్షేత్రమైన తిరుమలలోని శ్రీ భూ వరాహస్వామివారి ఆలయంలో సోమవారం ఉదయం వరాహ జయంతి శాస్త్రోక్తంగా జరిగింది.ఇందులో భాగంగా ఉదయం కలశస్థాపన, కలశ పూజ, పుణ్యాహవచనం చేపట్టారు. అనంతరం వేదమంత్రాల నడుమ మూలవర్లకు పాలు, పెరుగు, తేనె, కొబ్బరినీళ్లు, పసుపు, చందనంతో విశేషంగా అభిషేకం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో శ్రీవారి ఆలయ డిప్యూటీ ఈవో లోకనాథం, ఆలయ అర్చకులు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## శ్రీవారిని దర్శించుకున్న పలువురు ప్రముఖులు

**తిరుమల, మేజర్‌న్యూస్:** తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని పలువురు ప్రముఖులు దర్శించుకున్నారు. సోమవారం ఉదయం విఐపి విరామ సమయంలో ఏపీ మునిసిపల్ శాఖ మంత్రి నారాయణ, ఎంపీ మాగుంట శ్రీనివాస్, తెలంగాణ ఎంపీ రఘునందన్ రావులు వేర్వేరుగా కుటుంబ సభ్యులతో కలిసి స్వామి వారి సేవలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. దర్శన అనంతరం రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం అందించగా ఆలయ అధికారులు శ్రీవారి తీర్థ ప్రసాదాలు అందజేసి పట్టువస్త్రంతో సత్కరించారు.







## శ్రీవారి సుప్రభాత సేవలో నటుడు జయం రవి



**తిరుమల, మేజర్‌న్యూస్:** తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని ప్రముఖ తమిళ సినీ కథానాయకుడు జయం రవి దర్శించుకున్నారు. ఈరోజు ఉదయం సుప్రభాత సేవలో కుటుంబ సభ్యులతో కలిసి స్వామి వారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. దర్శన అనంతరం రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం అందించగా ఆలయ అధికారులు శ్రీవారి తీర్థ ప్రసాదాలు అందజేసి పట్టువస్త్రంతో సత్కరించారు.

# మున్సిపల్ చొరవతో కుక్కల పట్టివేత



**నగరి, మేజర్ న్యూస్:** నగరిమున్సిపల్ పరిధిలో కుక్కల బెడద ఎక్కు వగా ఉండడం, ఇటీవల జిల్లాలో చిన్నారిపై కుక్క లదాడి సంఘటనలు చోటుచేసుకోవడం, హ్యూమన్ రైట్స్ రాష్ట్ర కార్యదర్శి జ్యోతినాయుడు సభ్యులతోపాటు వెళ్లి. నగరి కమిషనర్ కృష్ణారెడ్డికి ఫిర్యాదు చేశారు. ఈ సంఘటనలపై మున్సిపల్ అధికారులు స్పందించారు. శుక్రవారం మున్సిపల్ పరిధిలోని వివిధ ప్రాంతాల్లో కుక్కల వేట ప్రారంభించారు. కుక్కలు పట్టడంలో ప్రత్యేక శిక్షణ పొందినవారిని రప్పించి కుక్కలను పట్టి తిరుపతి అనిమల్ కేర్లాండ్కు తరలించినట్లు శానిటరీ ఇన్స్పెక్టర్ పురుషోత్తం తెలిపారు. సచివాలయ సిబ్బంది, మున్సిపల్ కార్మికులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## 40 వ జాతీయ నేత్ర దాన పక్షోత్సవాల పోస్టర్‌ను ఆవిష్కరించ జిల్లా కలెక్టర్

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** 40 వ జాతీయ నేత్ర దాన పక్షోత్సవాల బ్యానర్స్, పోస్టర్స్ ను సోమ వారం జిల్లా కలెక్టర్ కార్యాలయము నందు కలెక్టర్ వెంకటేశ్వర్ ఆధ్వర్యం లో ఆవిష్కరించారు . ఈ సందర్భంగా కలెక్టర్ ప్రసంగిస్తూ ఈ నెల 25 నుండి వచ్చే నెల 8 వరకు నేత్ర దాన పక్షోత్స వాలు నిర్వహించ బడుతాయని తెలిపారు. నేత్రదానానికి కులము, మతము అడ్డు లేదని ఒకరు నేత్ర దానం చేయడం వలన ఇద్దరికి చూపు ప్రసాదించ వచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రైని కలెక్టర్ సందీప్ రఘు వాన్షి, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ బాల కృష్ణ నాయక్‌తో బాటు డిసి హెచ్‌ఎస్ డాక్టర్ ఆనంద మూర్తి, ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ మధు బాబు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## జానపద పోటీలలో విద్యార్థినులు ప్రతిభ



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** జానపద విజ్ఞాన దినోత్సవాన్ని సందర్భంగా ఎస్వీయూలోని డైరెక్టరేట్ ఆఫ్ స్టూడెంట్స్ వెల్ఫేర్ అండ్ కల్చరల్ అఫైర్స్ నిర్వహించిన పోటీలలో శ్రీపద్మావతి మహిళా డిగ్రీ పీజీ కళాశాల విద్యార్థినిలు ప్రతిభతో బహుమతులను సాధించారు. ఈ సందర్భంగా ప్రతిభ చూపిన విద్యార్థినిలను కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ టి.నారాయణమ్మ సోమవారం కళాశాలలో ప్రత్యేకంగా అభినందించారు. ఆమె మాట్లాడుతూ ఆగస్టు 22న నిర్వహించిన జానపద ఆర్కెస్ట్రా, జానపద కథలు వంటి విభాగాల్లో పాల్గొని ప్రతిభను కనబరిచి ప్రశంశ పత్రాలను, మెమొంటోలను బహుమతిగా అందుకోవడం కళాశాలకు గర్వకారణం అన్నారు. విద్యార్థినులను ప్రోత్సహించిన ఎస్వియు కల్చరల్ కోఆర్డినేటర్ డాక్టర్ పత్తిపాటి వివేక్ చౌదరి, నాగ పద్మ, జ్ఞాన ప్రసూన, డాక్టర్ పద్మిణి డాక్టర్ లక్ష్మీ సంధ్య, డాక్టర్ యామిని డాక్టర్ పికె పద్మజలను కృతజ్ఞతలు తెలియజేశారు. విద్యార్థినిలు మరెన్నో కార్యక్రమాల్లో పాల్గొని ప్రతిభను కనబరిచి బహుమతులను అందుకోవాలని సూచించారు ఈ కార్యక్రమంలో డా.జి భద్రమణి, డా ఎ విద్యుల్లత, జి సుధాకర్, అధ్యాపకులు, విద్యార్థినిలు పాల్గొన్నారు.

## ప్రభుత్వ నిబంధనలను పాటించి ప్రశాంత వాతావరణంలో వినాయక చవితి వేడుకలు నిర్వహించుకోవాలి

**: ఎస్ఐ నాగేశ్వరరావు**



**చౌడేపల్లిరూరల్, మేజర్‌న్యూస్:** ప్రభుత్వ నిబంధనలు పాటించి వినాయక చవితి సంబరాలను ప్రశాంత వాతావర ణంలో జరుపుకోవాలని ఎస్సై నాగేశ్వరరావు అన్నారు. సోమవారం స్థానిక పోలీస్ స్టేషన్లో మండలంలోని హిందూ మత పెద్దలతో ,యువకులతో సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన ప్రసంగిస్తూ గణపతి మండపమునకు అమర్చిన విద్యుత్ తీగలు ఎవరు అనవసరముగా ముట్టుకోకుండా చూడాలన్నారు. షార్ట్ సర్క్యూట్ కాకుండా వైర కనెక్షన్ సరిగా అమర్చి ఉండేటట్లు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఎక్కువ వేడిని ఉత్పత్తి చేసే బల్బులు వాడకూడదన్నారు. పైన కవర్లేని ఆలోచన వాడవద్దు అన్నారు. కనీసం ముగ్గురు వాలంటీర్లు రాత్రిపూట మండపంలో నిద్రించాలన్నారు. మండపముల సమీపమునకు జంతువులు రాకుండా నిరోధించాలన్నారు. మండపం వద్ద టపాకాయలు అగ్నికి కారణము వస్తువులను ఉంచరాదన్నారు. ఇలాంటి జాగ్రత్తలు పాటించి పండుగను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మండలంలోని హిందూ మత పెద్దలు యువకులు పాల్గొన్నారు.

## ఆర్విటి బాబు చే వినాయక విగ్రహాల బహూకరణ



**చౌడేపల్లి రూరల్, మేజర్‌న్యూస్:** పుంగనూరు తెలుగు దేశం పార్టీ నాయకుడు ఆర్వీటి బాబు ఆధ్వర్యంలో యువతకు వినాయక విగ్రహాలను బహుకరించారు. పుంగనూరు, పలమనేరు నియోజకవర్గాల్లోని మండలా ల్లో గల యువత కోసం పుంగనూరు ,చౌడేపల్లి ల వద్ద దాదాపు 500 వినాయక విగ్రహాలను బహుకరించినట్లు ఆర్ వి టి బాబు వర్గాలు తెలిపాయి. ఉదయం నుంచి సాయంత్రం వరకు వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన యువకులు వినాయక విగ్రహాలను తీసుకెళ్లారు. వినాయక చవితి ఖర్చుతో కూడుకున్న పండుగ కాబట్టి విగ్రహాలను బహుకరిస్తున్నట్లు వారు తెలిపారు. వ్యక్తిగత కార్యదర్శి దివాకర్ రెడ్డి స్థానిక నాయకుడు గిరినాయుడు పుంగనూరు పలమనేరు నియోజకవర్గాలకు చెందిన యువత పాల్గొన్నారు.

## ప్రింటర్ల దొంగ అరెస్ట్



**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** ప్రింటర్ల దొంగతనానికి పాల్పడిన వ్యక్తిని అరెస్టు చేసి రిమాండ్ కు పంపినట్లు వెదురుకుప్పం ఎస్సై వెంకటసుబ్బయ్య సోమవారం తెలిపారు. మండలంలోని కొమరగుంట రైతు సేవా కేంద్రం నందు ఆగస్టు 7వ తేదీ రాత్రి 2 ప్రింటర్లను దొంగతనానికి పాల్పడిన పచ్చికాపలం లోని మురళిని అరెస్టు చేసి రిమాండ్ కు పంపినట్లు ఎస్సై తెలిపారు.

## కాకాణి బేటికి నాయకులు తరలిరండి



**పెళ్లకూరు మేజర్‌న్యూస్:** మాజీ మంత్రి,ఉమ్మడి నెల్లూరు జిల్లా వైకాపా అధ్యక్షులు డాక్టర్ కాకాణి గోవర్ధన్‌రెడ్డితో భేటీ అయ్యేందుకు నేడు మండ లంలోని వైసీపీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలి రావాలని మండ ల వైయస్సార్ సీపీ అధ్యక్షులు ఒబ్బు వెంకట రత్నం పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి పై అక్రమకేసులు పెట్టి 86 రోజులు జైలులో నిర్బంధించి ఇటీవల విడుదల ఐన సందర్భంగా మాజీ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య పిలిపు మేరకు, ఉమ్మడి నెల్లూరు జిల్లా కేంద్ర సహకార బ్యాంక్ మాజీ చైర్మన్ కామిరెడ్డి సత్యనారాయణ రెడ్డి సమక్షంలో మండలంలోని నాయకులు అందరూ నేడు ఉదయం 9:00 గంటలకు మండలంలోని నాయకులు, కార్యకర్తలు అందరూ గోమతి సర్కిల్ వద్దకు చేరుకోవాలని తెలియచేసారు.

## మట్టి వినాయక ప్రతిమలనే ప్రతిష్టిద్దాం

**- పర్యావరణాన్ని పరిరక్షిద్దాం**

**- బిజెపి సీనియర్ నాయకులు చిట్టిబాబు కొల్లా**

**చిత్తూరు ప్రతినిధి, మేజర్‌న్యూస్:** వినాయక చవితి పండుగ కు మట్టి ప్రతిమలనే ప్రతిష్టించి పర్యావరణాన్ని పరిరక్షిద్దామని బిజెపి సీనియర్ నాయకులు చిట్టిబాబు కొల్లా నగరపాలక ఉన్నత పాఠశాల గిరింపేటలో విద్యార్థులతో సోమవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వినాయక చవితి పండుగ సమీపించే కొద్దీ వీధుల్లో కోలాహలం పెరుగుతుందని. వినాయక ప్రతిమలు కొనడం, సౌండ్ సర్వీస్ ద్వారా గీతాలు పాడించడం, పూజ సామాగ్రి అమ్మడంతో, రద్దీ వాతావరణం నెలకొం టుంది, కానీ ప్రధానంగా మనం ఆలోచించవలసింది, ఏమిటంటే మనం పూజించే వినాయక ప్రతిమలు మట్టితో చేసిందా లేక రసాయనాలతో చేసిందా,. ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ తో చేసిన పెద్ద పెద్ద విగ్రహాలు చూడ్డానికి అందంగా ఉంటుంది కానీ దాన్ని తయారీలో వినియోగించే రసాయనాలు నిమజ్జనం తర్వాత నీటిలో కలిసి భూగర్భ జలాలను కలుషితం చేస్తుందని, తద్వారా అనేక పర్యవసానాలు ఎదుర్కోవాల్సి వస్తుందని. గణేష్ విగ్రహాలను చెరువులతోపాటు నదుల్లో నిమజ్జనం చేయడం వలన అందులో ఉన్న హానికర పదార్థాలు నీటిలోని జీవరాసులు ప్రమాదం కలిగిస్తుంది. నీటిని కలుషితం చేస్తుందని, ఈ నేపథ్యంలో నేడు మట్టి వినాయక ప్రతిమలనే వాడుదాం, ప్రకృతిలో లభించే పత్రిలనే పూజకు వినియోగిద్దాం, పర్యావరణాన్ని కలుషితం కాకుండా కాపాడుదాం అనే అంశాలపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు రెడ్డి మస్తాన్, హేమంత్ చౌదరి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు మోహన్, వేణుగోపాల్, మనోహర్, లత, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.



## హంద్రీనీవా జలాల పరవళ్ళు

**- చూసి ఆనందం వ్యక్తం చేసిన మాజీ ఉప సర్పంచ్ ఎం ఆర్ నారాయణ**



**శాంతిపురం మేజర్‌న్యూస్ :** ఎన్నో సంవత్సరాలుగా కరువు ప్రాంతాన్ని సస్యశ్యామలం చేయడానికి అప్పటి ముఖ్య మంత్రి దివంగత నందమూరి తారక రామారావు సంక ల్పిస్తే ఇప్పుడు దానిని కుప్పం ముద్దుబిడ్డ రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రజల యొక్క కోరి కను సాకారం చేశాడని రాళ్ళబూదుగురు మాజీ ఉప సర్పంచ్ ఎం ఆర్ నారాయణ ఫీల్డ్ అసిస్టెంట్ ఆనంద్ తెలుపుతూ ఆయన ఆనందాన్ని పంచుకున్నారు. రాళ్ళబూదుగురు పరిసర ప్రాంతమైన చిన్నారిదొడ్డి నుండి హంద్రీనీవా ప్రవాహాన్ని చూడడానికి పెద్దవంక వద్దు ఉన్న స్వరంగ వద్ద వరకు వెళ్లి అక్కడ ప్రవహిస్తున్న నీటిని రైతులు ప్రజలు ప్రవాహానికి మంగళ హారతులు పూజలు నిర్వహించడం చూసి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు కృతజ్ఞతలు తెలిపారు.

## స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ



**కెవిబిపురం మేజర్‌న్యూస్ :** కేవిబి పురంలో సోమవారం మధ్యాహ్నం రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన స్మార్ట్ కార్డులను చేసే కార్యక్రమాన్ని మండల తాసిల్దార్ రోశయ్య ఎంపీడీవో మాలతి ఇన్స్పెక్టర్లు కరుణాకర్ తదిత రులు కలిసి ఏర్పాటు చేసిన సభలో ముఖ్యఅతిథిగా పాల్గొని ఎమ్మెల్యే కూటమి ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలు పేదవాడికి అందించడమే ప్రధాన ధ్యేయము అని చెప్పడం జరిగింది. అనంతరం తత్వం ప్రవేశపెట్టిన క్యూఆర్ కోడ్‌తో కలిగిన స్మార్ట్ సైజ్ రేషన్ కార్డులను చేయడం జరిగింది. అధికారులను నాయకులకు ఎమ్మెల్యే సూచనలిస్తూ ఏ అభివృద్ధి పథకం జరగాలన్న ఇప్పుడు వరకు ఐక్యతగా ఉంటే ప్రతి పేదవాడికి అద్దగలుగుతుందని పార్టీకి అభివృద్ధికి మందు కూడా ఉంటుందని ఎవ్వరూ కూడా లేకుండా ముందుకు పోలేమని అందరూ కలిసికట్టుగా పని చేద్దాం అని ఆయన పిలుపునిచ్చారు .అదే కదా ఇక సంక్షేమ పథకాలు రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసినది గత ప్రభుత్వాల కంటే తెలుగుదేశం పార్టీ అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టినది సూపర్ సిక్స్ పథకం ఆనాడు ఎన్నికల్లో వాగ్దానం ప్రకారం అన్ని అమలు జరుగుతున్నాయని వీళ్లందరినీ ప్రజలు గమ నించి రాబోవు స్థానిక సంస్థ ఎన్నికలలో తెలుగుదేశం పార్టీని అత్యధిక మెజార్టీతో గెలిపించుకునేందుకు మనమంతా కృషి చేయాలని ఆయన పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన పథకాలు అందే విధంగా ప్రతి ఒక్కరు అధికారులు అధికారులు నాయకులు చర్యలు చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వం ఏ పథకం మంజూరు చేసినా ఆ పథకం లబ్ధిలన్ని అందరికి అందేలా చూడాలన్నారు.

## బిజెపి చేస్తున్న అభివృద్ధి ఓర్వలేక తప్పుడు ప్రచారాలు

**పుంగనూరు, మేజర్‌న్యూస్:** పట్టణంలోని ట్రావెల్స్ బంగ్లాలో బిజెపి పట్టణ అధ్యక్షులు జగదీష్ రాజు ఆధ్వర్యంలో సోమవారం ఏర్పాటు చే సిన విలేకరుల సమావేశంలో ఆయ న మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఓట్ చోర్ గద్దే చోడ్ కార్యక్రమం నిర్వహించి భారతీయ జనతా పార్టీ ఎలక్షన్ ట్రైంలో ఓట్లను దొంగిలించారని తప్పు పడుతూ మాట్లాడారు. దేశ వ్యాప్తంగా ప్రజలు భారతీయ జనతా పార్టీ మీద ఉన్న గౌరవాన్ని గత ఏడాది ఓట్ల రూపంలో ప్రతి పక్ష పార్టీలకు సమాధానం చెప్పారు. దేశమంతటా ఒకేసారి బీజేపీ అందుకున్న విజయాన్ని జీర్ణించుకోలేక పార్టీ మీద చెడు ఆరోపణలు చేస్తున్నారని అన్నారు. అలాగే కాంగ్రెస్ లీడర్ రాహుల్ గాంధీ లాగా బీజేపీ నాయకులు వంశపారంపర్య రాజ కీయాలకు పాల్పడలేదని అన్నారు.గతంలో ఎందరి ఓ చనిపోయిన ప్రజల ఓట్లను రద్దు చేయకుండా వాటిని దొంగ ఓట్ల రూపంలో వాడు కున్న ఘనత కాంగ్రెస్ పార్టీకే చెల్లుతుందని అన్నారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ మల్లికా రాణి, జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ పెద్దమఠం బాబు, అరవ పల్లి వెంకటరెడ్డి, చంద్రరాజు, జంగాల ఉమా మహేష్, రమేష్, రెడ్డి కుమార్, సుబ్రమణ్యం రాజు, హర్ష వర్ధన్ రాజు, మంజు, దిలీప్, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.



## పదోన్నతి పొందిన పెంచలయ్యకు ఘనంగా సత్కారం



**గూడూరు, మేజర్‌న్యూస్:** గూడూరు పట్టణ మెప్మా సిటీ మిషన్ మేనేజర్ గా విధులు నిర్వహిస్తూ పదోన్నతి పొంది కోనసీమ జిల్లా పీడీ గా వెళు తున్న పెంచలయ్యను ఘనంగా సత్కరిం చారు. సోమవారం మెప్మా సిఓలు, పట్టణ సమాఖ్య అధ్యక్షులు, టిఎల్ఎఫ్ ఆర్‌పిలు, ఎస్ఎల్ఎఫ్ ఆర్పీలు, సిబ్బంది ఘనంగా సత్క రించి సన్మానించారు. ఈ సందర్భంగా సిఓలు మాట్లాడుతూ మెప్మా ఏర్పాటైనప్పుడు నుంచి సిఓగా బాధ్యతలు చేపట్టి అనంతరం టిపిఆర్ ఓగా, ఐబిగా, ఎస్ఎస్‌గా పదోన్నతుల పొంది విధులు నిర్వహించి ప్రాజెక్టు డైరెక్టర్‌గా పదోన్నతిపై వెళ్లడం తమకెంతో సంతోషంగా ఉం దన్నారు. గూడూరు పట్టణ మెప్మా సిటీ మిషన్ మేనేజర్ గా గూడూరు పట్టణ మెప్మాను ఎలాంటి ఒడిదుడుకులు లేకుండా సమర్థవంతంగా నిర్వహిస్తూ, ప్రభుత్వ పథకాలను ప్రజలందరికీ చేర్చడంలో సిబ్బంది చేత సమర్థవంతంగా పని చేపిస్తూ మన్ననలను పొందారన్నారు. కోనసీమ జిల్లా ప్రాజెక్టు డైరెక్టర్ గా వెళ్తున్న పెంచలయ్యను గూడూరు మెప్మా సిబ్బంది ఘనంగా సత్కరించి సన్మానించారు. కార్యక్రమంలో మెప్మా సీవోలు , డీఈవో, టిఎల్ఎఫ్ అధ్యక్షులు, టీఎల్ ఫ్ ఆర్పీలు ,ఎస్ఎల్ఎఫ్ ఆర్పీలు అదేవిధంగా ఇంచార్జి సిఎంఎంగా పదోన్నతి పొందిన చందన ను మెప్మా సిఓలు, సిబ్బంది, టిఎల్ఎఫ్ ,ఎస్-ఎల్ఎఫ్ఆర్‌పిలు, అధ్యక్షులు శుభాకాంక్షలు తెలియచేసారు.

## మసీదును సందర్శించాలని ఎమ్మెల్యేకి వినతి

**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** కార్వేటి నగరంలో ఉన్న మసీ దు అభివృద్ధికి మసీదును సందర్శించాలని స్థానిక ఎమ్మె ల్యే, ప్రభుత్వ విప్ థామస్‌కు ముస్లిం నౌషాద్ సందర్శించాలని, పలు అభివృద్ధి కార్యక్రమాలు ఒక సమయం కేటాయిం చారు. చెప్పడంతో ఎమ్మెల్యే స్పందిస్తూ మసీ దును సందర్శి స్తాను హామీ ఇచ్చా రు. మీరు వెంట మండల తెలుగు దేశం పార్టీ అధ్య క్షులు చెంగ్రా యాదవ్, ఎమ్మెల్యే అన్న రాజా, పొ ల్యూషన్ బోర్డ్ డైరెక్టర్ నాగే శ్వరరావు, రవి యాదవ్, తిరుమల నాథ్, ఎస్ ఆర్ పురం నాయకులు పాల్గొన్నారు.




### నోటీసు

ఇందుమూలముగా తెలియజేయడ మేమనగా చిత్తూరు జిల్లా, వెదురు కుప్పం మండలం మారేపల్లి గ్రామ పంచాయతి, మారేపల్లి గ్రామంలో శ్రీ సీతారాముల దేవాలయం కలదు. ఈ దేవాలయమును దేవాదాయ శాఖ నందు సెక్షన్ 43 కింద రిజిస్టర్ చేయదలచినాము ఇందుకు సంబంధించి ఏదైనా అభ్యంతరాలు ఉన్న ఎడల సహాయ కమిషనర్ దేవాదాయ శాఖ చిత్తూరు వారి కార్యాలయం నందు 15 రోజులలోపు అభ్యంతరాలు తెలియ జేయగలరు.

ఇట్లు : **ఆలయ కమిటీ**
గ్రామ ప్రజలు మారేపల్లి,
వెదురుకుప్పం మండలం, చిత్తూరు జిల్లా.

# పారదర్శకంగా రేషన్ పంపిణీ కోసమే స్మార్ట్ కార్డుల పంపిణీ

## ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు

**తిరుపతి క్రైమ్, మేజర్‌న్యూస్:** పారదర్శకంగా నిత్యవసర సరుకులు పంపిణీ కోసమే స్మార్ట్ కార్డులను పంపిణీ చేస్తున్నట్లు ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు తెలిపారు. క్లస్టర్‌ఇంచార్జ్ పుష్పావతి యాదవ్ ఆధ్వర్యంలో ఎన్జీవో కాలనీలో సోమవారం గిరిజన మహిళలకు రేషన్ స్మార్ట్ కార్డులను ఎమ్మెల్యే చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఎమ్మెల్యే శ్రీనివాసులు మాట్లాడుతూ పాత రేషన్ కార్డుల స్థానంలో ఎన్డీఏ కూటమి ప్రభుత్వం స్మార్ట్‌కార్డులను ప్రవేశపెట్టిందని చెప్పారు. క్యూఆర్ కోడ్‌తో రేషన్‌కార్డు దారిని వివరాలు రేషన్ ఎప్పుడు ఎక్కడ తీసుకున్నారు, తన



వివరాలు స్పష్టంగా స్మార్ట్ కార్డు ద్వారా తెలుస్తాయన్నారు. తిరుపతి నియోజకవర్గంలో 66,243 మందికి స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ చేస్తున్నట్లు పేర్కొన్నారు. వృద్ధులు వికలాంగులకు ప్రతినెల 26వ తేదీ నుంచి 31వ తేదీ వరకు ఇంటి వద్దకే నిత్యవసర సరుకులు పంపిణీ చేస్తున్నట్లు చెప్పారు. క్లస్టర్ ఇంచార్జ్ పుష్పావతియాదవ్ మాట్లాడుతూ ఒక వైసీపీ ప్రభుత్వంలో నిత్యవసర సరుకుల పంపిణీలు అవకతవకలు జరిగేవని, వాటిని పూర్తిగా కట్టడి చేయడంతో పాటు అర్హులైన వారందరికీ స్మార్ట్ రేషన్ కార్డుల ద్వారా నిత్యవసర సరుకులు పంపిణీ జరుగుతుందని చెప్పారు. జగన్ రెడ్డి పాలనలో ఒక్క కొత్త రేషన్ కార్డు ఇచ్చిన పాపాన పోలేదన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలో కూటమి ప్రభుత్వంలో అర్హులైన పేదలందరికీ పారదర్శకంగా ప్రతినెల స్మార్ట్ కార్డుల ద్వారా నిత్యవసర సరుకుల పంపిణీ జరుగుతుందని ఎక్కడ ఎలాంటి అవక తవకలు జరిగే ఆస్కారం ఉండదని పుష్పావతి యాదవ్ చెప్పారు. ఈ కార్యక్రమంలో డీఎస్ఓ రాజు, తహసీల్దార్ సురేష్ కుమార్, అర్బన్ డెవలప్మెంట్ ఫైనాన్స్ అండ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ డైరెక్టర్ ఊకా విజయ్ కుమార్, టిడిపి రాష్ట్ర కార్యదర్శి దంపూరి భాస్కర్ యాదవ్, డిప్యూటీ మేయర్ ఆర్‌సి మునికృష్ణ, జనసేన పార్టీ నగర అధ్యక్షులు రాజారెడ్డి, టిడిపి నగర ప్రధాన కార్యదర్శి నైనార్ మహేష్ యాదవ్, కెవి.రమణ సూర్య కుమారి, రాధా తదితరులు పాల్గొన్నారు.

# పీజీఆర్ఎస్ కార్యక్రమం ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించండి

## నగర పాలక సంస్థ కమిషనర్ నరసింహా ప్రసాద్

**చిత్తూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్:** నగరపాలక కార్యాలయంలో సోమవారం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించి కమిషనర్ పి.నరసింహ ప్రసాద్ ప్రజల నుంచి వినతులు, ఫిర్యాదులు స్వీకరించారు. నగరపాలక పరిధిలోని ప్రజలు తమ సమస్యలపై కమిషనరుకు వినతి పత్రాలు సమర్పించి పరిష్కరించాలని కోరారు. ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులను కమిషనర్ అక్కడికక్కడే సంబంధిత అధికారులతో చర్చించారు. క్షేత్రస్థాయి విచారణ చేసి సత్వరం పరిష్కరించాల్సిందిగా ఆదేశించారు. పీజీ ఆర్ఎస్‌లో అందే ప్రతి ఫిర్యాదుపై తప్పనిసరిగా క్షేత్రస్థాయి విచారణ చేసి నివేదిక సమర్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో సహాయ కమిషనర్ ఎ.ప్రసాద్, ఎంహెచ్ఓ డా.లోకేష్, ఏసీపీ నాగేంద్ర, ఎంఈ వెంకటరామి రెడ్డి, ఇతర అధికారులు పాల్గొన్నారు.



# చెరువులో అక్రమ నిర్మాణంపై చర్యలు తప్పవు

### సూర్య కథనంతో హోటల్ నిర్వాహకులకు నోటీసులు

### చర్యలు చేపడతామన్న తహసీల్దార్

**రేణిగుంట, మేజర్‌న్యూస్:** సూర్యదినపత్రిక కథనానికి స్పందించిన రేణిగుంట తహసీల్దార్ చంద్రశేఖర్ రెడ్డి. తూకివాకం పంచాయతీలో ఉన్న ఇరిగేషన్ రెవెన్యూ అధికారులు సహకారంతో చెరువులో హోటల్ కథానానికి స్పందించిన రేణిగుంట మండల తహసీల్దార్ చంద్రశేఖర్ రెడ్డి సోమవారం తహసీల్దార్ కార్యాలయంలో సూర్యదినపత్రిక ప్రతినిధితో ఆయన మాట్లాడుతూ చెరువులో నిర్మించిన హోటల్‌పై




తప్పనిసరిగా చర్యలు తీసుకుంటామని కథనం వచ్చిన వెంటనే హోటల్ నిర్వాహకులకు (కబ్జా దారులకు) ఇప్పటికే మొదటి నోటీసులు జారీ చేశామని, అనంతరం మరో రెండు నోటీసులు ఇచ్చి తప్పనిసరిగా నలవై ఐదు రోజులు తరువాత పూర్తిస్థాయిలో చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు.

# ఘనంగా చెన్నరాయస్వామి కల్యాణోత్సవం

**పలమనేరు, మేజర్‌న్యూస్:** గంగవరం మండలంలోని గండ్రాజుపల్లి పంచాయతీ సరమట్ల పల్లె గ్రామంలో శ్రీ భూదేవి శ్రీదేవిలక్ష్మి చెన్నరాయస్వామి ఆలయంలో కల్యాణోత్సవం సోమవారం పగలు శాస్త్రోక్తంగా ఘనంగా జరిగింది. ఇందులో భాగంగా ఆదివారం సాయంత్రం మహాగణపతి పూజ కలిశస్థాపనల వంటి దైవిక కార్యక్రమాలతో ప్రారంభమై సోమవారం ఉదయం సుప్రభాతసేవ కలిశారాధన హోమము మహా కుంభాభిషేకం వంటి పూజాది కార్యక్రమాలు పిదప స్వామివారి తిరుకల్యాణోత్సవం వైభవంగా జరిగింది.అనంతరం అన్నదాన కార్యక్రమం జరిపారు.ఈ కార్యక్రమంలో సరమట్ల పల్లె గ్రామస్థులే గాక చుట్టు పక్కల గ్రామస్థులతో పాటు కర్నాటక రాష్ట్రంలోని భక్తులు పాల్గొని స్వామివారి కృపకు పాత్రులయ్యారు.కాగా రాత్రి మర్రిమాకులపల్లె గ్రామస్థులచే మేలుదీపం నిర్వహించి పుష్ప పల్లకి సేవ అంగరంగవైభవంగా జరిపారు. బాణసంచావేడుకలు,నయ్యాండి నృత్యములు కోలాటాలు వంటి కార్యక్రమాల నడుమ పుష్ప పల్లకి సేవ ముగిసింది.



# ప్రజా సమస్యల పరిష్కార వేదికకు 321 అర్జీలు

### పీజీఆర్ఎస్‌లో వచ్చిన ఆర్జీలకు మొదటి ప్రాధాన్యతతో తక్షణ పరిష్కారం చూపాలి

### విభిన్న ప్రతిభా వంతుల వయోవృద్ధుల పెన్షన్ల కొరకు ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు

### జిల్లా కలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సమస్యల పరిష్కార వేదికకు అధిక ప్రాధాన్యత ఇస్తుందని, (పిజిఆర్ఎస్) కార్యక్రమంలో వచ్చిన అర్జీలను నాణ్యతతో పరిష్కారం చూపి మానవతా దృక్పదంతో వ్యవహరించాలని జిల్లా కలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్ జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం ఉదయం జిల్లా కలెక్టరేట్ నందు ఏర్పాటు చేసిన ప్రజాసమస్యల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్) లో జిల్లా కలెక్టరేట్ కార్యాలయమునకు జిల్లా మారుమూల ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారులకు పిజిఆర్ఎస్ పరిష్కార వేదిక ఆవరణంలో అన్ని సదుపాయాలు కల్పించివచ్చిన అర్జీలపై తగినచర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. జిల్లా ట్రైని కలెక్టర్ సందీప్‌రఘు వాన్షీ, జిల్లా రెవెన్యూ అధికారి జి.నరసింహులు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు దేవేంద్ర రెడ్డి, శివశంకర్ నాయక్,సుధా రాణి ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి వినతులను స్వీకరించి, ఆన్లైన్ నమోదు చేసి అర్జీదారులకు రసీదులు అందించారు. అనంతరం ఆగస్టు 25 నుండి సెప్టెంబర్ 8వరకు జరుగు జాతీయ నేత్రదాన పక్షోత్సవాలు బ్యానర్‌ను స్థానిక కలెక్టరేట్లో జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు.



**శాఖల వారీగా అర్జీల వివరాలు...** రెవెన్యూ-151, పంచాయతీ రాజ్-30, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్-24, హోంశాఖ-32, సివిల్ సప్లైస్-12, స్కూల్ ఎడ్యుకేషన్-8, రూరల్‌పావర్టీ-3, రూరల్ డెవలప్మెంట్-8, గ్రామసచివాలయం వార్డు సచివాలయం-6, విద్యుత్‌శాఖ-9, హయ్యర్‌ఎడ్యుకేషన్-1, సర్వేల్యాండ్ రికార్డ్స్-4, ఏపీఎస్ ఆర్టీసీ-6, అటవీశాఖ-1, శ్రీ వెంకటేశ్వర యూనివర్సిటీ-8, పబ్లిక్ హెల్త్-4, గృహ నిర్మాణ శాఖ-2, హార్టికల్చర్-1, పరిశ్రమలశాఖ-1, సోషల్ వెల్ఫేర్-2, బీసీ కార్పొరేషన్-1, వాటర్ రిసోర్సెస్-1, బీసీ వెల్ఫేర్-2, మత్స్య శాఖ-1, టీటీడీ-1 వేరసి మొత్తం 321 అర్జీలు రావడం జరిగిందని సంబంధిత అధికారులు వచ్చిన అర్జీలపై దృష్టి పెట్టి వేగవంతంగా పరిష్కరించాలని స్పందనకు హాజరైన వివిధ శాఖల అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు.

# వినాయక నిమజ్జనానికి కట్టమంచి చెరువుకట్ట వద్ద ఏర్పాట్లు

**చిత్తూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్:** వినాయక నిమజ్జనానికి కట్టమంచి చెరువు కట్ట వద్ద ఏర్పాట్లు వేగంగా, పక్కాగా చేపట్టాలని కమిషనర్ పి నరసింహ ప్రసాద్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం సాయంత్రం కమిషనర్ ఎంహెచ్ఓ డా. లోకేష్, ఎంఈ వెంకటరామి రెడ్డితో కలిసి చెరువు కట్ట వద్ద చేపడుతున్న ఏర్పాట్లను పరిశీలించి, అధికారులకు పలు సూచనలు ఇచ్చారు. వినాయక నిమజ్జనం సంద ర్భంగా తీసుకోవలసిన జాగ్రత్తలు, చేపట్టా ల్సిన ఏర్పాట్లు, ఉద్యోగులు, సిబ్బంది కేటాయింపు, విధుల నిర్వహణ తదితర అంశాలపై చర్చించారు. చెరువులో వినా యక విగ్రహాల నిమర్జనానికి అవసరమైన మేర నీటిని, ప్రత్యేక వేదికను సిద్ధం చేయాలన్నారు. బారికేట్ల నిర్మాణం, లైటింగ్, నీటి సరఫరా, మొబైల్ టాయిలెట్ల ఏర్పాట్లపై చర్చించారు. పెద్ద విగ్రహాలను నిమర్జనం చేయడానికి క్రేన్లు అందు బాటులో ఉంచాలన్నారు. చెరువు కట్ట వద్ద చేపడుతున్న పారిశుద్ధ్య కార్యక్రమాలను పరిశీలించారు. నిమజ్జనం సజావుగా, విజయవంతంగా సాగేందుకు వీలుగా ప్రజారోగ్య విభాగం, ఇంజనీరింగ్ విభాగం నుంచి అధికారులు, సిబ్బంది కేటాయింపు, విధులు నిర్వహణ పూర్తి చేయాలన్నారు. మొబైల్ టాయిలెట్లను అందుబాటులోకి తేవాలని, మెడికల్‌క్యాంపు ఏర్పాటు చేయాలన్నారు. కార్యక్రమంలో డీఈ శ్రావణి, శానిటరీ ఇన్స్పెక్టర్లు, కార్యదర్శులు పాల్గొన్నారు.



# వ్యర్థాలతో అనర్థాలు

వైద్యశాలల నుంచి వచ్చే వ్యర్థాలు కొత్త సమస్యలు తీసుకొస్తున్నాయి. వీటిని సక్రమంగా నిర్వీర్యం చేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుండడంతో ప్రజారోగ్యాన్ని, పర్యావరణాన్ని దెబ్బతీస్తున్నాయి. కొన్ని ఆస్పత్రులు రోగుల నుంచి వెలువడే ఫ్లూయిడ్స్ను ఎలాంటి సీవరేజీ ట్రీట్మెంట్ చేయకుండానే డ్రైనేజీలోకి వదులుతున్నారు. 200 డిగ్రీల సెల్సి యస్ ఉష్ణోగ్రతల్లో నిర్వీర్యం చేయాల్సిన మందులు డంపింగ్ యార్డుల్లో కుళ్లిపోతుండటంతో అనేక దుష్పరిణామాలు ఎదురవుతున్నాయి. వాతావరణం, జలాలు, కలుషితమవడంతో అనారోగ్యాలు ప్రబలుతున్నాయి. హైపటైటిస్ వంటి వ్యాధులు విజృంభిస్తున్నాయి. యాంటి బయోటిక్స్ మందులు కుళ్లిపోవడం వల్ల ఆ వ్యర్థాల నుంచి కొత్తరకం బ్యాక్టీరియా పుట్టుకొస్తోంది. దీనివల్ల కొత్తరకం జబ్బులు సోకుతున్నా యి. మందులు చెత్త కుప్పల్లో కుళ్లిపోవడం వల్ల వాయుకాలుష్యం పెరిగి, గాలి ద్వారా వ్యాప్తిచెందే జబ్బుల ప్రభావం పెరుగుతోంది. భూగర్భ జలాలు విషతుల్యమై ఈ నీటిని తాగడం వల్ల మనుషులతో పాటు జంతువులకు కూడా మూత్రపిండాలు, కాలేయ సమస్యలు, హెపటైటిస్–బి వంటి జబ్బులు వస్తున్నాయి.

**వి.కోట మేజర్న్యూస్** పలమనేరు నగరంతో పాటు, వి.కోట, పలమనేరు నియోజక వర్గంలో పెద్దపంజాణి, గంగవరం, పలమనేరు, బైరెడ్డిపల్లి మండలాల్లో పలు ప్రైవేటు ఆస్పత్రులు ఉన్నాయి. కానీ వాటిలో బయో కెమికల్ వ్యర్థాల నిర్వహణ అనేది తూతూమంత్రంగా జరుగుతోందన్న విమర్శలున్నాయి. నగరం,మున్సిపల్ కేంద్రాల్లో మేజర్ డ్రైన్లలో నిత్యం ఈ బయో వ్యర్థాలు ఎక్కువగా కనిపిస్తుంటాయి. వాస్తవానికి వీటిని శుద్ధి చేయాలి. లేదంటే భూమిలో లోతుగా పాతాలి. కానీ ఇదెక్కడా అమలవుతున్న దాఖలాలు లేవు.ఏ వ్యాధుల నియంత్రణకు ఔషధాలుగా వాడుతారో.. అవే బయో వ్యర్థాలుగా మారి ప్రజారోగ్యానికి తీవ్ర భంగం కలిగిస్తున్నాయి. బయోవ్యర్థాలను బహిరంగంగా పడవేస్తున్న ఆయా ఆస్పత్రులపై సంబంధిత అధికారుల పర్యవేక్షణ పూర్తిగా కొరవడిందన్న విమర్శలు ఉన్నాయి.

**ప్రజారోగ్యానికి భంగం...** ఆస్పత్రుల నిర్వహణలో బయోకెమికల్, మెడికల్ వ్యర్థాల నిర్వహణ ప్రధానమైనది. కానీ కొన్ని ప్రైవేటు ఆస్పత్రులు ఈ రెండు అంశాలు పట్టించుకోవడం లేదు.ఫలితంగా ప్రజారోగ్యానికి భంగం కలిగిస్తున్నాయి. నియోజకవర్గ వ్యాప్తంగా సుమారు వేయి ప్రైవేటు ఆస్పత్రులు ఉన్నాయి. వి.కోట పట్టణంలో సుమారు 50 ఆస్పత్రులు ఉన్నాయి. అయితే రోగులకు వైద్యసేవలు అందించడం ఎంత ముఖ్యమో వినియోగించే ఔషధాలు,మందులు, వాడిన సామగ్రిని సంరక్షిస్తూ..



వ్యర్థాల నిర్వహణ అంతే అవసరం.కానీ నియోజక వర్గంలో చాలా ఆస్పత్రుల్లో వ్యర్థాల నిర్వహణ అనేది సక్రమంగా జరగడం లేదు. కొన్ని ఆస్పత్రులు మునిసిపల్, పంచాయతీ పారిశుధ్య కార్మికులతో ఒప్పందం చేసుకొని వారికి కొంతమొత్తం అందించి డంపింగ్ యార్డులకు తరలిస్తున్నట్టు తెలుస్తోంది. డంపింగ్ యార్డులకు వెళ్తున్న బయో మెడికల్ వ్యర్థాలతో ప్రజారోగ్యానికి తీరని భంగం కలుగుతోంది.బయో మెడికల్ వ్యర్థాల్లో చాలారకమైన బ్యాక్టీరియా,వైరస్, రోగకారకాలు వ్యాపించి..చాలామంది ప్రజలు అనారోగ్యం బారిన పడుతున్నారు.బయో మెడికల్ వ్యర్థాల కారణంగా గాలి, నీరు, నేల సైతం కలుషితం అవుతున్నాయి.

**అంతటా జీవ వైద్య వ్యర్థాలు...** సాధారణంగా వ్యాధి నిర్ధారణ,చికిత్సలో దూది, సూది,సిరంజీ వంటి ఎక్కువగా వినియోగిస్తుంటారు. ఒకసారి వాడిన తరువాత ఇవి వ్యర్థాల జాబితాలో చేరుతాయి.అయితే వైద్య ఆరోగ్య పరిభాషలో వీటిని జీవవైద్య వ్యర్థాలుగా పరిగణిస్తారు.వీటి నిర్వహణ సరిగ్గా లేకపోతే ప్రజారోగ్యానికి పెను ప్రమా దమే.వా స్తవానికి వీటిని శాస్త్రీయ విధానాల్లో వర్గీకరిం చాలి. సురక్షితంగా తరలించాలి. తరువాతా శుద్ధి చేయాలి. అలా శుద్ధి చేయడానికి వీలులేని వ్యర్థాలను భూమి లోపల పాతాలి.కానీ ఈ ప్రక్రియ ఏదీ జరగడం లేదు. చాలా ఆస్పత్రుల్లో వీటిని భద్రపరిచేందుకు గదులా లేవు.ప్రత్యేక విభాగాలు లేవు. దీంతో సూదులు, సిరంజీలు, మాస్కులు, దూదిచే తొడుగులు,బ్లడ్ బ్యాగులు, రక్తపరీక్ష పరికరాలు, కణజాలం,గ్లూకోజ్ బాటిళ్లు, వైర్లం పీపీఈ కిట్లువంటి వాటిని కొన్ని ఆస్పత్రుల యాజమా న్యాలు ఇష్టారాజ్యంగా పడేస్తున్నాయి. నియోజకవర్గంలో చాలా ఆస్పత్రుల వద్ద పరిశీలిస్తే వెనుక భాగంలో,రోడ్ల పారబోస్తున్నారు. డ్రైనేజీలు, చెత్తకుప్పల వద్ద నిర్జీన ప్రదేశాల్లో ఈ బయో మెడికవ్యర్థాలు ఎక్కడికక్కడే కనిపిస్తు న్నాయి. వాస్తవానికి ఎప్పటికప్పుడు ఆస్పత్రులను కాలుష్య నియంత్రణ మండలి అధికారులు తనిఖీ చేయాలి.ఈ విషయంలో స్థాని సంస్థలు సైతం బాధ్యతగా పనిచేయాలి. కానీ నియోజకవర్గంలో ఆ పరిస్థితి కనిపించడం లేదు ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి బయోమెడికల్ వ్యర్థాల నియంత్రణపై దృష్టి సారించాలని పలమనేరు నియోజకవర్గ ప్రజలు కోరుతున్నారు.



## రేషన్ అక్రమాలకు స్మార్ట్ కార్డులతో చెక్

**మున్సిపల్ వైస్ చైర్మన్ 786రఫీ,**
**నాయుడుపేట వ్యవసాయ మార్కెటింగ్ కమిటీ చైర్మన్ ఉయ్యాల ప్రవీణ్**
**పిచ్చిరెడ్డితోపులో స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ చేసిన 786రఫీ, ఉయ్యాల ప్రవీణ్**

**నాయుడుపేట, మేజర్న్యూస్:** లబ్దిదారులకు ఉపయోగపడేవిధంగా కొత్తగా స్మార్ట్ రేషన్ కార్డులను ప్రభుత్వం అందజేస్తోందని ప్రభుత్వం రేషన్ పంపిణీ మరింత పారదర్శంగా



జవాబుదారీతనంగా నిర్వహించాలని లక్ష్యంతో పాత కార్డులు స్థానంలో రాజముద్రతో ఏటీఎం కార్డు సైజులో ముద్రించి క్యూఆర్ కోడ్ కలిగిన కొత్త రేషన్ కార్డులను అందుబాటులోకి తీసుకురావడం అభినందనీయమనిరేషన్ పంపిణీలో అక్రమాలు అరికట్టడానికి రాష్ట్ర ప్రభుత్వం స్మార్ట్ కార్డులు అందుబాటులోకి తీసుకురావడం జరిగిందని మున్సిపల్ వైస్ చైర్మన్ 786రఫీ, నాయుడుపేట వ్యవసాయ మార్కెటింగ్ కమిటీ చైర్మన్ ఉయ్యాల ప్రవీణ్లు తెలియజేశారు. సోమవారం నాయుడుపేట పట్టణంలోని పిచ్చిరెడ్డితోపులో ఉన్న రేషన్ షాపు నందు తహశీల్దార్ మాగర్ల రాజేంద్ర ఆధ్వర్యంలో రేషన్ స్మార్ట్కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. రఫీ, ఉయ్యాల ప్రవీణ్లు ముఖ్య అతిధులుగా పాల్గొని లబ్ధిదారులకు స్మార్ట్ కార్డులు అందజేశారు. వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు ఎన్నికల్లో ఇచ్చిన హామీల మేరకు సూపర్సిక్స్ పథకాలను అమలు చేస్తున్నారన్నారు. ప్రజల ఆశీర్వాదంతో నియోజకవర్గం అభివృద్ధి పథంలో సూళ్లూరుపేట ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ, మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం కృషిచేస్తున్నారని అభివృద్ధికి అహర్నిశలు శ్రమిస్తున్నారని కొనియాడారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత విప్లమాత్మక మార్పులకు శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు. ఈ స్మార్ట్ కార్డులో ఉండే క్యూఆర్ కోడ్ను స్కాన్ చేయడం ద్వారా లబ్ధిదారుడు ఎప్పుడు, ఎక్కడ సరుకులు తీసుకున్నాడనే సమాచారం నేరుగా ప్రభుత్వానికి చేరుతుందని, దీనివల్ల పంపిణీవ్యవస్థలో పూర్తిపారదర్శకత సాధ్యమవుతుందన్నారు. తహశీల్దార్ మాగర్ల రాజేంద్ర మాట్లాడుతూ ప్రభుత్వం పాత విధానాన్ని మార్చి స్మార్ట్ రైస్ కార్డులు ఇచ్చేందుకు డిజిటలైజ్ చేయడం, అలానే కార్డులపై ఎక్కడా నాయకుల ఫొటోలు ఉండకుండా డిజైన్ చేశారు. కుటుంబసభ్యుల ఫొటోలు మాత్రమే ఈ కార్డులో ఉండనున్నాయన్నారు. ఈ స్మార్ట్ రేషన్ కార్డులను డెబిట్, క్రెడిట్ కార్డు సైజులలో ఇవ్వబోతున్నామని, ఇంకా కుటుంబ సభ్యుల వివరాలు, కార్డు నెంబర్లు బాగా కనిపించేలా తయారు చేయడం జరిగిందన్నారు. నాయుడుపేట మండలంలో సుమారు 24వేల స్మార్ట్రేషన్ కార్డులు అందజేయనున్నట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ సురేష్ బాబు, మున్సిపల్ మేనేజర్ ఉరుకుందమ్మ, వీఆర్వో బూదనం రమేష్, సచివాలయ ఉద్యోగులు, రేషన్ డీలర్లు, పట్టణ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## బాల్య వివాహాలు చేయడం చట్టరీత్యా నేరం

**జిల్లా ప్రధాన సివిల్ న్యాయమూర్తి భారతి**

**పూతలపట్టు, మేజర్న్యూస్:** బాల్య వివాహాలు చేయడం చట్టరీత్యా నేరమని అలా చేస్తే తల్లిదండ్రులపై కఠిన చర్యలు తీసుకుంటామని చిత్తూరు ప్రధాన సావాధికార సివిల్ న్యాయమూర్తి భారతి విద్యార్థి తల్లిదండ్రులకు సూచించారు సోమవారం గిరిజన సమైక్య శాఖ జిల్లా సేవాధికార సంస్థ వైద్యఆరోగ్య స్త్రీసంక్షేమ శాఖ ఆధ్వర్యంలో సోమవారం ఉదయం పూతలపట్టు జిల్లా ఉన్నత ప్రజా పరిషత్ పాఠశాల అమ్మేపల్లి అరుంధతి వాడలో ప్రజలకు విద్యార్థులకు సివిల్ జడ్జి



భారతి ఆధ్వర్యంలో బాల్యవివాహాలపై అవగాహన కార్యక్రమం చేపట్టినారు. పూతలపట్టు జిల్లాపరిషత్ పాఠశాల నందు విద్యార్థులను ఉద్దేశించి న్యాయమూర్తి భారతి మాట్లాడుతూ బాల్యవివాహాలు చేసుకోవడం వలన ఎలాంటి అవాంతరాలు జరుగుతుందని ఆమె వారికి క్షుణ్ణంగా వివరించారు. అమ్మేపల్లె అరుంధతివాడ నందు ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆమె ప్రజలను సమస్యలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రధానంగా గ్రామంలో ఎలాంటి సమస్యలు ఎదుర్కొంటున్నారని వారిని అడిగి తెలుసుకున్నారు. సమస్యలు ఏదైనా ఉంటే మా నాయకుడు గుంటూరు మురళి, యువరాజునాయుడు పరిష్కారం చూపే నాకు న్యాయం చేస్తారని వారు జడ్జికి వివరించారు. జడ్జి భారతి గుంటూరు మురళిని ఆమె ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో పూతలపట్టు సీఐ కృష్ణమోహన్ ఇన్చార్జి ఎంపీడీఓ శ్రీనివాసులు, పంచాయితీ కార్య దర్శులు చంద్రమౌళి అనిత సచివాలయ డిజిటల్ అసిస్టెంట్ నవీన్ పూజిత ప్రధానోపాధ్యాయులు మధుసూదన్ రెడ్డి, సర్పంచ్ శిలామణి ఎంపీటీసీ లావణ్య షణ్ముఖం, వార్డుమెంబర్ బాలాజీ అంగన్వాడీ, ఆరోగ్య సిబ్బంది విజయ, గిరిజన సంక్షేమ శాఖ వైద్య ఆరోగ్యశాఖ పోలీస్ సిబ్బంది రాజేంద్రజ్యోతి, ఐసిడిఎస్ సూపర్వైజర్లు, శ్యామ్కుమార్, గ్రామస్తులు పాల్గొన్నారు.

## మాతమ్మ ఆలయ మహాసమారాధన

**చిత్తూరు(అర్బన్), మేజర్న్యూస్:** చిత్తూరు ఓటిచెరువు గ్రామంలో సుమారు 70 ఏళ్ల చారిత్రిక గల శ్రీశ్రీశ్రీ మాతమ్మ ఆలయం నూతన నిర్మాణం పూర్తయింది. గ్రామ పెద్దల సహకారంతో, విరాళ దాతల ఆర్థిక సహాయంతో, ఈ ఆలయాన్ని పునర్నిర్మాణం చేసి సోమవారం ఉదయం మహెూత్సాహంగా మహాసమారాధన నిర్వహించారు. ఉదయం 4 గంటల నుంచి 5గంటల శుభ ముహూర్తంలో వేదపండితుల మంత్రోచ్చారణల మధ్య అమ్మవారిని నూతన ఆలయంలో ప్రతిష్ఠించారు. అనంతరం కుంభాభిషేకం, హెూమయజ్ఞం వేదవిధానాల ప్రకారం ఘనంగా జరిగింది. గ్రామ మహిళలు పసుపు వస్త్రాలు ధరించి, పురుషులు సంప్రదాయ దుస్తులతో పాల్గొని విశేష భక్తిశ్రద్ధలతో అమ్మవారిని ఆరాధించారు.మహిళా భక్తులకు పసుపు,చీర జగిట్ల ,కుంకుమ, గాజులు పంపిణీ చేయగా, భక్తులకు తాంబూలాలనూ అందజేశారు. ఆలయ వాతావరణం పూలతోరణాలు, వడ్లకట్టెలు,





మామిడి ఆకు తోరణాలతో అలంకరించబడి పండుగ వాతావరణాన్ని సృష్టించింది. మధ్యాహ్నం 1గంటలకు అన్నదానం నిర్వహించి భక్తులకు ప్రసాదం పంపిణీ చేశారు. భక్తులంతా క్రమపద్ధతిలో కూర్చుని భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో మాదిగ ఎంప్లాయిస్ ఫెడరేషన్ సభ్యులు పులివారు బాబు, ల్యాబ్ శివ, దేవరాజులు, జాన్ బాబు, మహేష్, సుబ్రమణ్యం, సురేష్, వీరప్ప తదితరులు పాల్గొన్నారు. వీరంతా స్వయంగా భక్తుల చేతుల్లోకి అన్నప్రసాదం అందించారు. గ్రామ పెద్దలు కె.మధు, టి.రాజేష్ ఆధ్వర్యంలో, కార్పొరేటర్ చందు రెడ్డి సహకారంతో ఆలయ నిర్మాణం సాఫల్యం సాధించింది. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణంలో ఆనందోత్సాహాలు నెలకొన్నాయి. గ్రామ ప్రజలు, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని అమ్మవారి కరుణకు తాము పాత్రులయ్యామన్న సంతోషాన్ని వ్యక్తం చేశారు.

## స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ చేసిన బృందమ్మ



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్ :** సీఎం చంద్రబాబునాయుడు, పౌరసరఫరాల శాఖ నాదెండ్ల మనోహర్,ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి సూచనలు మేరకు శ్రీకాళహస్తి పట్టణం గాంధీ వీధిలో 11వ రేషన్ దుకాణంలో నూతనంగా ప్రవేశపెట్టిన క్యూఆర్ కోడ్ ఆధారిత స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి శాసనసభ్యులు తల్లి బొజ్జల బృందమ్మ, ఆర్టీవో భాను ప్రకాష్ రెడ్డి ,తహసిల్దార్, పట్టణ అధ్యక్షులు విజయ్ కుమార్ చేతులు మీదుగా అర్హత కలిగిన రేషన్ కార్డు దారులకు ఈ స్మార్ట్ రేషన్ కార్డును అందించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శి కాసరం రమేష్, తిరుపతి పార్లమెంటు కోశాధికారి కంఠ రమేష్, రేషన్ డీలర్ వివేక్ గౌడ్, వాకచర్ల గుర్రప్ప శెట్టి, డివి నారాయణ, కిట్టు, మల్లీశ్వరమ్మ, సుమతి,కోరా రాకేష్, మస్తాన్, సీను, బాబు నాయుడు, సురేష్, బద్రి, కిషోర్, తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



కొండమిట్టలో స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి ఆదేశాలు మేరకు శ్రీకాళహస్తి పట్టణం 23 వవార్డు కొండమిట్ట ప్రాంతంలో తెలుగుదేశం పార్టీ నేత నాగమల్లి దుర్గాప్రసాద్ ఆధ్వర్యంలో స్మార్ట్ రేషన్ కార్డులు ప్రజలకు పంపిణీ చేశారు. దుర్గాప్రసాద్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతి కుటుంబానికి స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ చేయడం హర్షించదగ్గ విషయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ యువ నేత నాగమల్లి వినయ్. తదితర తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆలయ అభివృద్ధికి విరాళం



**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** మండలంలోని డిఎం పురం పంచాయతీ పరిధిలో ఉన్న పాత దేవరకొండగా గ్రామ సమీపంలో వెలసి నైనేరమ్మ గుంట పెద్ద వెలసిన శ్రీశ్రీశ్రీ నేనేరమ్మ దేవస్థానం దేరా కంద్రిగ అమ్మవారికి కార్వేటినగరం మేజర్ పంచాయతీ చింతోపు చెందిన లలితమ్మ కుమార్తెలు ప్రమీల నాగరాణి అమ్మవారికి పూజలు చేసి పదివేల రూపాయలు కానుక ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త ఆనందుడు దొమ్మరాయ ప్రకాష్ రాజారెడ్డి, మోహన్ రెడ్డి పాల్గొన్నారు.

## విద్యార్థినులకు వాటర్ బాటిల్స్ పంపిణీ



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి పట్టణం గిరిజన సంక్షేమ హాస్టల్‌లో శ్రీకాళహస్తి హెల్పింగ్ హ్యాండ్స్ స్వచ్ఛంద సంస్థ వారు విద్యార్థినిలకు వాటర్ బాటిల్ పంపిణీ చేయడం జరిగింది. హెల్పింగ్ హాండ్స్ వారి ఆహ్వానం వరకు విద్యార్థులకు వాటర్ బాటిల్స్ పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు కోలా ఆనంద్, జనసేనపార్టీ జిల్లా కార్యదర్శి కొట్టెసాయి, నాయకులు కుమార్, గరికపాటి చంద్ర, కవిత, ఈర్ల చిరంజీవి. బీజేపీ నాయకులు గరికపాటి రమేష్ బాబు, టీడీపీ నాయకులు వజ్రం కిషోర్, కళాశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## చిత్తూరు జిల్లా జూనియర్ షూటింగ్ బాల్ జట్ల ఎంపిక



**కుప్పం,మేజర్ న్యూస్:** బి.ఆర్.అంబేద్కర్ గురుకుల పాఠశాల నందు షూటింగ్ బాల్ జూనియర్ బాల బాలికల జిల్లా జట్ల ఎంపిక జరిగినది. ఈ ఎంపిక కార్యక్రమానికి జిల్లా నలుమూలల నుండి సుమారు వంద మందికి పైగా క్రీడాకారులు పాల్గొన్నా రాని చిత్తూరు జిల్లా షూటింగ్ బాల్ అసోసియేషన్ చైర్మన్ మహేష్, జిల్లా ఆర్గనైజర్ కార్యదర్శి వేణుగోపాల్ తెలిపారు. ఎంపికైనటువంటి క్రీడాకారులు సెప్టెంబర్ నెలలో నెల్లూరు జిల్లా బుచ్చిరెడ్డిపాలెంలో రాష్ట్రస్థాయి టోర్నమెంట్లో పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా షూటింగ్ బాల్ అసోసియేషన్ ప్రెసిడెంట్ పవన్ కళ్యాణ్ మరియు గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ ఎంపికైన క్రీడాకారులను రాష్ట్ర స్థాయి లోను మెరుగైన ఫలితాలు సాధించాలి కోరారు. ఈ కార్యక్రమంలో కోశాధికారి సెల్వం, వైస్ ప్రెసిడెంట్ లోకనాదం, జాయింట్ సెక్రటరీ జబ్బీర్, వేణు, జమున, సబిత, స్వాతి, వ్యాయమ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ప్రసాద్ రావును సన్మానించిన విప్ థామస్



**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** చిత్తూరు నగరంలో ఎంపీ కార్యాలయంలో చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాద్ రావు మర్యాదపూర్వకంగా కలిసి గంగాధర్ నెల్లూరు నియోజకవర్గం అభివృద్ధికి గురించి చర్చించిన ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే డాక్టర్ వి ఎం థామస్ అనంతరం ఎంపిని ప్రభుత్వ విప్ సన్మానించారు.

## రాష్ట్రస్థాయి క్విజ్ పోటీలో విజేతలుగా నిలవాలి



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** జిల్లా ఆరోగ్య శాఖ డా.శైలజ, డి ఎం హెచ్ ఓ క్లస్టర్ ప్రోగ్రామ్ ఆఫీసర్ కోటి రెడ్డి ఆధ్వర్యంలో తిరుపతి జిల్లా స్థాయిలో ఎయిడ్స్ అవగాహన క్విజ్ పోటీలు నిర్వహించారు. ఇందులో శ్రీవెంకటేశ్వర జూనియర్ కళాశాలకు చెందిన విద్యార్థులు జి వెంకట మురారి, జి వెంగ మునీర్ పాల్గొని విజేతలుగా నిలిచి 26న విజయవాడ వేదికగా జరిగే రాష్ట్రస్థాయి క్విజ్ పోటీలకు అర్హత సాధించారు. రాష్ట్రస్థాయి పీస్ పోటీలకు పాల్గొనేందుకు సోమవారం విజయవాడకు వెళ్లిన విద్యార్థులను కళాశాల ప్రిన్సిపల్ సి.ప్రకాష్ బాబు అభినందించారు. కష్టపడి రాష్ట్ర స్థాయి క్విజ్ పోటీలో ఉత్తమ ప్రదర్శనతో విజేతలై నిలిచి జిల్లాకు, టిటిడి విద్యాసంస్థలకు పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో రెడ్ రిబ్బన్ క్లబ్ కన్వీనర్ వి. ప్రసన్న లక్ష్మీ, అధ్యాపకులు, వై.మహేశ్వరయ్య, డా.సి.ఎల్.చెన్నారెడ్డి పాల్గొన్నారు.

## భూమనా నీకు ఇది తగదు

**-మీ గురువింద గింజ వైఖరి ఇకనైనా మార్చుకోండి**
**-టిడిపి సీనియర్ నాయకుడు పి.సుబ్బయ్య హితవు**



**తిరుపతిసిటీ, మేజర్‌న్యూస్:** రాష్ట్రంలో ఐదేళ్లు అధికారం లో ఉండి అందిన కాడికి దోచుకుని వాటాలు పంచుకుని చివరికి రాష్ట్రానికి రాజధాని కూడా లేకుండా చేసి, ప్రస్తుతం సెంట్రల్ జైలుకు క్యూ కడుతున్న వైసిపి నేతల దయనీయ స్థితిని చూసి మతిస్థిమితం తప్పి తిరుపతి మాజీ వైసీపీ ఎమ్మెల్యే భూమన కరుణాకర్ రెడ్డి టిడిపి మంత్రిపై అనుచిత వ్యాఖ్యలు, ఆరోపణలు చేయడం హాస్యాస్పదంగా ఉందని తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత,ఎస్సీ నాయకుడు,13వ డివిజన్ అధ్యక్షుడు పి.సుబ్బయ్య ఎద్దేవా చేశారు. జిల్లా ఇన్చార్జి మంత్రిపై తన స్థాయి మరచి విమర్శలు చేసిన ఎన్సి.సుధాకర్ రెడ్డి ఇప్పుడు చేసిన తప్పు కు పార్టీ క్రమశిక్షణ కమిటీ ముందు చేతులు కట్టుకొని సమాధానం చెప్పే పరిస్థితుల్లో ఉన్నారని అన్నారు. తనకు తాను మానసిక శిక్షకుడని చెప్పుకునే ఎన్సి సుధాకర్ రెడ్డి తన మానసిక పరిస్థితి ఏమిటో సరి చూసుకోకుండా,తన స్థాయి ఏంటో అర్థం చేసుకోకుండా మంత్రిపై చేసిన విమర్శను అద్దం పెట్టుకుని నోటికి వచ్చినట్లు మాట్లాడటం రాజకీయాల్లో భూమన దరిద్రపుగొట్టు రాజకీయాలకు నిదర్శనంగా కనిపిస్తోందన్నారు. ఆయన తీరు చూస్తే గురువింద గింజ సైతం ఆశ్చర్యపడేలా ఉందన్నారు.వైసీపీలో ఆ పార్టీ అధినేత నుంచి మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు సైతం అధికారాన్ని అడ్డు పెట్టుకొని అడ్డదిడ్డంగా దిగజారి వ్యవహరించిన తీరు కళ్ళ ముందు కనిపిస్తుంటే టిడిపి మంత్రిపై విమర్శ ఎలా చేయాలని అనిపించిందని భూమనను ప్రశ్నించారు. లిక్కర్ కుంభకోణంలో మీ సోదర సమానుడు మీ శిష్యుడు చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి ప్రస్తుతం సెంట్రల్ జైల్లో ఉన్న విషయం గుర్తుకు రాలేదా అన్నారు. ఆంధ్ర రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తూ సూపర్ సిక్స్‌లు అమలు చేస్తున్న కూటమి ప్రభుత్వంపై విమర్శలు చేస్తే తప్పు ప్రజలు పట్టించు కోరన్నట్లుగా వ్యవహరించడం ఇకనైనా మానుకోవాలని, లేనిపక్షంలో ప్రజలు ఈసారి ఓట్లతో కాకుండా చేతలతో కూడా బుద్ధి చెబుతారని హెచ్చరించారు.

## మట్టి గణపయ్యే ముద్దు



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** పర్యావరణానికి హాని కలిగించే ప్లాస్టిక్ వద్దు మట్టి గణపయ్య ముద్దు అని ప్రిన్సిపాల్ ప్రకాష్‌బాబు అన్నా రు. ఏపీ కాలుష్య నియంత్రణ మండలి తిరుపతి శాఖ ఆధ్వర్యంలో రానున్న వినాయక చవితి వేడుకలను పురస్కరించుకుని మట్టి గణపతి ముద్దు ప్లాస్టర్ ఆఫ్ పారిస్ వద్దు' అనే కళారూపం కార్యక్ర మాన్ని ఎస్వీజెసి ప్రిన్సిపాల్ సి.ప్రకాష్ బాబు సోమవారం ప్రారం భించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు మట్టి గణపతులకు పూజలు నిర్వహించి పర్యావరణ పరిరక్షణలో భాగస్వా ములు కావాలని పిలుపునిచ్చారు. పర్యావరణ హిత వినాయక చవితిపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు తమవంతు కృషి చేయాలని కోరారు. వి.లావరాజు, వై.చిరంజీవి కళాకారులచే ప్రద ర్శించిన మట్టితో చేసిన కళారూపం విద్యార్థులను ఆకర్షించింది. ఇం దులో అధ్యాపకులు కోలా కృష్ణ కిషోర్, డా.సి.ఎల్. చెన్నారెడ్డి, వై.చిన్న కేశవులు విద్యార్థులు పాల్గొన్నారు.

## మహిళా పొదుపు పరపతి సంఘాలు వార్షిక సమావేశం



**ఏర్పేడు, మేజర్‌న్యూస్ :** మండలంలోని యండి పుత్తూరు గ్రామంలో యండి పుత్తూరు పరస్పర సహాయ సహకార పొదుపు, పరపతి సంఘాల వారి ఆధ్వర్యంలో వార్షిక మహా సభ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా సర్పంచ్ మోహన ప్రియ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సిసి మంజుల మాట్లాడుతూ గ్రామంలో ఉన్న సంఘాలు వివరాలను పొందిన రుణాలు వివరాలను తెలియచేసారు. ఈ సందర్భంగా సర్పంచ్ మోహనప్రియ మాట్లాడుతూ సంఘాల ద్వారా తీసుకున్న రుణాలను సకాలంలో చెల్లించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి ఝాన్సి సచివాలయ సిబ్బంది సంఘమిత్ర హైమావతి వీవో లీడర్ అమ్ములు సంఘాల మహిళలు పాల్గొన్నారు.

## "కృషితో నాస్తి దుర్భిక్షం" బిసిఎన్

**- విద్యాసంస్థల చైర్మన్ డా. బి.సి నాగరాజ్**



**కుప్పం,మేజర్‌న్యూస్:** కుప్పం ఇంజనీరింగ్ కాలేజీ లో బి.టెక్ ప్రథమ సంవత్సర తరగతుల ప్రారం భోత్సవ కార్యక్ర మంను సోమవారం ఘనం గా నిర్వహించారు. ఈ కార్య క్రమానికి బిసిఎన్ విద్యాసం స్థల చైర్మన్ డా.బి.సి.నాగరాజ్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుప్పం ఇంజనీరింగ్ కాలేజీ లో విశ్వవిద్యాలయానికి తగిన విధముగా అన్ని వసతులు ఉన్నాయని వాటిని విద్యార్థులు సద్వినియోగం చేసుకొని తాము అనుకొన్న లక్ష్యాన్ని సాధించాలని ఆకాంక్షించారు. విద్యార్థులు తమ బి.టెక్ కోర్స్ ను పూర్తిచేయడానికి కుప్పం ఇంజనీరింగ్ కాలేజీను ఎన్నుకోవడం సంతోషదాయకమన్నారు. ఇంజనీరింగ్ కాలేజీ వైస్ చైర్మన్ డా ఎన్. సునీల్‌రాజ్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థికి తాను అనుకున్న లక్ష్యాలను సాధించాలనే తపన ఉంటుంది, కానీ వారిలో కొంత మంది మాత్రమే తాము అనుకున్న లక్ష్యం వైపు నిష్టగా పయనించి చివరకు విజయం సాధిస్తారరన్నారు. కార్యక్రమంలో హైదరాబాద్‌కు చెందిన డైరెక్టర్ మాతృభూమి మోటివేషన్ నాగప్రసాద్, మోటివేషనల్ స్పీకర్, పాల్గొని విద్యార్థులకు నైపుణ్య అభివృద్ధి పై అవగాహనా కల్పించారు. ఈ కార్య క్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డా .ఎస్.సుధాకర బాబు, వైస్ -ప్రిన్సిపాల్ డాక్టర్.ఎస్.భాస్కరన్, హ్యూమానిటీస్ అండ్ సైన్సెస్ విభాగాధిపతి జె.మాధవన్, విభాగాధిపతులు, అధ్యాపకులు, పి.ఆర్.ఓ ప్రవీణ్ కుమార్, విద్యార్థులు పాల్గొన్నారు.

## స్మార్ట్ రేషన్ కార్డులు సద్వినియోగం చేసుకోండి



**చంద్రగిరి, మేజర్‌న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్మార్ట్ కార్డు రేషన్ కార్డులను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తాసిల్దార్ శివరామ సుబ్బయ్య తెలిపారు. డిసిఎంఎస్ అధ్యక్షులు సుబ్రహ్మణ్యం నాయుడు స్వగ్రామం పనపాకం పంచాయతీలో సోమవారం ఆయన కూటమి ప్రభుత్వ నాయకులతో కలిసి లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేశారు. పాత రేషన్ కార్డు స్థానంలో రాష్ట్ర ప్రభుత్వం స్మార్ట్ రేషన్ కార్డులు ప్రవేశపెట్టడం వాటి ప్రయోజనాలను తహసీల్దార్ వివరించారు. ఇదివరకే రేషన్ కార్డులు కలిగి ఉన్న ప్రతి ఒక్కరికి తమ సిబ్బంది స్మార్ట్ రేషన్ కార్డులను వారి ఇంటికి వద్దకే చేరుస్తారని తెలిపారు. ఎవరికైనా స్మార్ట్ రేషన్ కార్డులు అందని పక్షంలో, కొత్త రేషన్ కార్డులకు దరఖాస్తు చేసుకునేవారు, దరఖాస్తు చేసుకోవాలని, వాటిని పరిశీలించి, అర్హత గల ప్రతి ఒక్కరికి రేషన్ కార్డును ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వం ఆదేశించి ఉన్న దృశ్యా ప్రతి ఒక్కరికి న్యాయం జరుగుతుందని తెలిపారు. జనసేన పార్టీ సీనియర్ నాయకుడు తపసి మురళి రెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం చేతల ప్రభుత్వమే కానీ మాటల ప్రభుత్వం కాదని తెలిపారు. స్థానిక శాసనసభ్యులు పులివర్తి నాని నియోజకవర్గాన్ని అన్ని విధాల అభివృద్ధి చేస్తూ ప్రజల మన్ననలు పొందుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో, డిప్యూటీ ఎంపీడీవో వెంకటరత్నం నాయుడు, శేఖర్, టిడిపి మండల అధ్యక్షుడు బాలకృష్ణమూర్తి, జనసేన పార్టీ సీనియర్ నాయకుడు తపసి మురళి రెడ్డి, ఇసురుపాటి శంకర్, ఎంపీటీసీ మాజీ సభ్యులు గురవయ్య, మేడసాని కుమార్, మిట్టపాలెం మాజీ సర్పంచ్ బాలసుబ్రమణ్యం, కూటమి ప్రభుత్వ నాయకులు, కార్యకర్తలు గ్రామస్తులు పాల్గొన్నారు.

## నూతన సిడిపిఓను కలిసిన ఫోరం పర్ అంగన్వాడీ యూనియన్ నాయకులు



**పలమనేరు, మేజర్ న్యూస్:** పలమనేరు పట్టణములో ఐసిడిఎస్ కార్యాలయం నందు సిడిపిఓగా నూతన బాధ్యతలు స్వీకరించిన ఉమామహేశ్వరిని పలమనేరు నియోజకవర్గ ఏపీ ఫోరం పర్ అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్, మినీ వర్కర్స్ యూనియన్ నాయకులు సోమవారం మర్యాదపూర్వకంగా కలిసి పరిచయం చేసుకుని స్థానిక అంగన్వాడీ వర్కర్లు ,హెల్పర్లు, మినీ వర్కర్లు ఎదుర్కొంటున్న సమస్యలపైచర్చించారు. ఈ సందర్భంగా ఏపీ ఫోరం పర్ అంగన్వాడి యూనియన్ రాష్ట్ర సహాయ కార్యదర్శి సరస్వతి మాట్లాడుతూ రాష్ట్రస్థాయిలో నాలుగో ప్రత్యామ్నాయ యూనియన్ గా తమ యూనియన్ ఏర్పాటు చేశామని గత రెండు సంవత్సరం కాలం నుండి అంగన్వాడీ వర్కర్లు ,హెల్పర్లు మినీ వర్కర్ల సమస్యలపై నిరంతరం నిస్వార్థంతో రాజీలేని పోరాటం చేస్తున్నామని వివరించారు. ఐసిడిఎస్ కార్యాలయంలో అధికారికంగా జరిగే ప్రతి కార్యక్రమానికి తమ యూనియన్ కు సమాచారం ఇవ్వాలని కోరారు. ప్రభుత్వం దృష్టిలో తమ యూనియన్ ప్రత్యేకంగా గుర్తింపు ఉందని వివరించారు. వర్కర్లు, హెల్పర్లు, మినీ వర్కర్లు న్యాయమైన సమస్యలు తమ దృష్టికి వచ్చినవి మీ దృష్టికి తీసుకొస్తామని పరిశీలించిన పిమ్మట న్యాయబద్ధమైనవి మీరు పరిష్కరించాలని కోరారు. ఈ సందర్భంగా సిడిపిఓ సానుకూలంగా స్పందిస్తూ కచ్చితంగా మా పరిధిలో ఉన్న సమస్యలను పరిష్కరిస్తామని మా పరిధిలో లేని సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్ళి పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో చిలకమ్మా, రెడ్డమ్మ, నాగరత్న, శకుంతల, నిర్మల, తదితరులు పాల్గొన్నారు.

## ఇన్నోవేషన్ స్టార్టప్స్‌పై ప్యానెల్ చర్చ

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** శ్రీపద్మావతి మహిళా వర్సిటీ, ఇన్స్టిట్యూషన్స్ ఇన్నోవేషన్ కౌన్సిల్ ఆధ్వర్యంలో ఇన్నోవేషన్ అండ్ స్టార్టప్ ఎకోసిస్టమ్ ఎనే బ్లర్స్" అనే అంశంపై ప్యానెల్ చర్చ కల్పనా చావ్లా భవనంలో వుమెన్ బయోటెక్ ఇన్క్యుబేషన్ ఫెసిలిటీ బయో నెస్ట్ లో సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆచార్య ఎన్జీరంగా వ్యవసాయ కళాశాల పోషణ ఇంక్యుబేటర్ డాక్టర్ కదిరి మోహన్, బెస్ట్ బయోటెక్ ఇండస్ట్రియల్ పార్క్ డాక్టర్ ఏ శ్రీదేవి, ది విడిసైన్సెస్ ప్రైవేట్ లిమిటెడ్ డాక్టర్ కే గౌతమి ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడారు. ప్రవీణులు తమ ప్రసంగంలో ఇన్నోవేషన్ ఎకోసిస్టమ్ బలోపేతం, మహిళా వ్యాపారవేత్తలకు సాధికారత, బయోటెక్నాలజీ అనుబంధ రంగాలలో స్టార్టప్స్ ప్రోత్సాహం అవసరాన్ని ప్రత్యేకంగా హైలైట్ చేశారు. మహిళా ఆధారిత స్టార్టప్‌ను పెంపొందించడంలో దేశీయ స్థాయిలో స్టార్టప్ ఇండియా, ఆత్మనిర్భర్ భారత్ దిశగా తమ వంతు కృషి కొనసాగిస్తామని వర్సిటీ వ్యక్తం చేసింది. ఇందులో ప్రొఫెసర్ ఎం.విద్యావతి, ఎ.అమల పాల్గొన్నారు.



## స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ



**తొట్టంబేడు, మేజర్‌న్యూస్:** ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి సూచన మేరకు శ్రీకాళహస్తి మాజీ మంత్రి బొజ్జల గోపాల కృష్ణారెడ్డి సతీమణి బొజ్జల బృందమ్మ ఆధ్వర్యంలో తొట్టంబేడు మండలం చేమూరు గ్రామంలో స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో తొట్టంబేడు మండల అధ్యక్షులు రావిళ్ళ ముని రాజా నాయుడు, బోడవరం చంద్రారెడ్డి, క్లస్టర్ ఇంచార్జ్ కొన్నల రమేష్, యూనిట్ ఇంచార్జ్ భాస్కర్ నాయుడు బూత్ ఇంచార్జ్ రాఘవ రెడ్డి , గున్నయ్య. కనపర్తి శంకర్ నాయుడు. సచివాలయం సిబ్బంది. తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## కొత్తూరులో స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ

**పెళ్లకూరు, మేజర్‌న్యూస్:** మండలంలోని కొత్తూరు గ్రామం నందు కూటమి ప్రభుత్వం రాష్ట్ర ప్రజలకు ప్రవేశపెట్టిన స్మార్ట్ రేషన్ కార్డులను తహసీల్దార్ సి.హెచ్ హరికృష్ణ ఆధ్వర్యంలో తెలుగు దేశం మండల అధ్యక్షులు సంచి కృష్ణయ్య చేతుల మీదు గా ప్రజలకు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ..సరుకులు పొందిన, పొందని వారి వివరాలు ఎప్పటికప్పుడు అప్ డేటెడ్ గా కనిపించేలా క్యూఆర్ కోడ్ స్మార్ట్ రేషన్ కార్డులు అందుబాటులోకి వచ్చాయన్నారు.రేషన్ పంపిణీ వ్యవస్థలో చోటుచేసుకుంటున్న లోపాలను సరిదిద్దేందుకు ఈ స్మార్ట్ కార్డులు దోహదం చేస్తాయన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చాక ప్రజలకు సౌకర్యవంతంగా అనేక మార్పులు తీసుకొస్తోందన్నారు. 1వ తేదీ నుంచి 15వ తేదీ వరకు లబ్ధిదారులు ఏ రోజైనా రేషన్ షాపుకి వెళ్లి సరుకులు పొందవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో స్వర్ణముఖి అనికట్టు ప్రాజెక్ట్ కమిటీ చైర్మన్ దామెర ప్రసాద్ నాయుడు, టీడీపీ నాయకులు నేలవల్లి సిద్దులయ్య నాయుడు తదితరులు పాల్గొన్నారు.



## తిరుమలలో స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ



**తిరుమల, మేజర్ న్యూస్:** కూటమి ప్రభుత్వంలో నూతనంగా సాంకేతిక వినియోగంతో రూపొందించిన స్మార్ట్ రేషన్ కార్డులు లబ్ధిదారులకు టిడిపి నేతలు పంపిణీ చేశారు. ఈ మేరకు సోమవారం తిరుమలలోని బాలాజీ నగర్ కమిటీ హాల్లో 153 నూతన స్మార్ట్ కార్డులను లబ్ధిదారులకు టిడిపి నేతలు అందజే శారు. ఈ సందర్భంగా తిరుమల టిడిపి అధ్యక్షుడు సుద్దాల రాజు యాదవ్ మాట్లాడుతూ చౌక బియ్యం దుర్వినియోగం కాకుండా రాష్ట్ర ప్రభుత్వం నూతన స్మార్ట్ రేషన్ కార్డులను ప్రవేశపెట్టిందన్నారు. దీని ద్వారా క్యూఆర్ కోడ్ ను స్కాన్ చేసి రేషన్ తీసుకునే సౌకర్యం కల్పించడం అభినందనీయమన్నారు. ఇందులో తిరుమల టిడిపి ప్రధాన కార్యదర్శి డబ్బ్యా కె శివ షణ్ముగం, ఎన్డీఏ కూటమి నాయకులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## రుసా కోర్డినేటర్ రాజీనామా

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** ఎస్వీయూలో పాలన నానాటికి కుంటుపడుతోంది. ఇందులో భాగంగా రుసా కోర్డినేటర్ పై ఎస్వీ అధికారుల ఒత్తిడి ఎక్కువ కావడంతో రాజీనామా సంచలనం సృష్టిస్తోంది. వర్సిటీ అధికారులు నిధుల వినియోగంపై పలు మార్లు టార్చర్ పెడుతున్నారని రుసా కోర్డినేటర్ విరుచుకపడ్డారు. ఈ మేరకు ఆమె బహిరంగంగా వీసీకి రాజీనామా లేఖను సంధించడంతో వర్సిటీలో పెద్ద ఎత్తున్న చర్చనీయాంశమైంది. రుసా నిధులు దుర్వినియోగం కావడానికి ఆమె సమ్మతించకపోవడంతోనే ఈ పరిస్థితి నెలకొందని వర్సిటీ పెద్ద ఎత్తున చర్చజరుగుతోంది.

## డీఈగా పదోన్నతి పొందిన లోకేష్

**చిత్తూరు కార్పొరేషన్ మేజర్ న్యూస్ :** చిత్తూరు నగర పాలక సంస్థలో ఏఈగా పనిచేస్తూ డీఈగా పదోన్నతి పొందిన లోకేష్ ను కమిషనర్ పి నరసింహ ప్రసాద్ అభినందించారు. సోమవారం సాయంత్రం నగరపాలక కార్యాలయంలో పుత్తూరు మున్సిపల్ డీఈ గా వెళ్తున్న లోకేష్ కు పుష్ప గుచ్చాల అందించి అభినందించారు. కార్యక్రమంలో ఎంఈ వెంకటరామి రెడ్డి పాల్గొన్నారు.



# నిధులు లేవని చెప్పడానికి మీకు అధికారం ఎక్కడిది

- ఎంపిడిఓపై మండిపడ్డ సర్పంచ్ కందమూడి
- జీలపాటూరు గ్రామభివృద్ధికి సహకరించండి



**పెళ్లకూరు, మేజర్‌న్యూస్ :** మండల పరిషత్ అభివృద్ధి అధికారి ప్రమీల రాణి పై మండలంలోని జీలపాటూరు గ్రామానికి చెందిన ఉమ్మడి నెల్లూరు జిల్లా సర్పంచ్‌ల సంఘం అధ్యక్షులు కందమూడి శివ కుమార్ మండిపడ్డారు.ఎంపిడిఓ కార్యాలయం ఎదుట ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ జీలపాటూరు గ్రామంలో కొత్త సిమెంట్ రోడ్డును మంజూరు చేయాలంటూ కలెక్టర్ కార్యాలయంలో ఫిర్యాదు చేశామన్నారు.చేసిన తక్షణమే ఈ సమస్యను డ్వామా పిడి దగ్గర సమస్యను పరిష్కరించుకోండని మెసేజ్ రూపంలో రావడం జరిగిందని తెలిపారు.డ్వామా పిడి వెంటనే స్పందించి గ్రామభివృద్ధికి ప్రతి ఒక్క అధికారి సహకరించాలన్న ధోరణిలో ఈ సమస్యను పంచాయతీ రాజ్ డిపార్ట్మెంట్ కు తరలించడం జరిగిందన్నారు. పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ అధికారులు 410 మీటర్ల పొడవు ఉన్న రోడ్డు కి సిమెంట్ రోడ్డు కచ్చితంగా వేయాలని 17 లక్షలు రూపాయలు ఖర్చు అవుతుందని వారు ఎస్టిమేషన్ వేసి ఈ అర్జీని ఎంపిడిఓ కార్యాలయంకు పంపించారన్నారు. అందరూ అధికారులు ఈ సమస్యకు సానుకూలంగా స్పందిస్తే కాని ఎంపిడిఓ మాత్రం ఎన్ఆర్ఈజీఈఎస్ గ్రాంట్‌లో నిధులు లేవు అన్నట్టుగా ఎండార్స్మెంట్ ఇచ్చి ఇచ్చిన కంప్లైంట్ ను క్లోజ్ చేయడం జరిగిందని వారు మండిపడ్డారు. ఎన్ఆర్ ఈజీఈఎస్ నిధులు లేవని చెప్పే హక్కు మీకుందా అంటూ వారిని ప్రశ్నించారు.ఇలాంటి అధికారుల వల్లె పార్టీకి చెడ్డ పేరు రాక మానదు అని పేర్కొన్నారు.గ్రామభివృద్ధికి సహకరించవలసిన అధికారి ఇలా ఎందుకు చేస్తున్నారో ఆశ్చర్యంగా ఉందన్నారు.ఇప్పటికైనా జిల్లా స్థాయి అధికారులు స్పందించి తగు నాయ్యం చేయాలని వారు కోరారు.

## పేదలకు సంజీవని స్మార్ట్ రేషన్ కార్డులు

-తిరుపతి పార్లమెంట్ బిసి సెల్ కార్యవర్గ సభ్యులు పాడి వెంకటసుబ్బయ్య యాదవ్

**ఓజిలి, మేజర్‌న్యూస్:** పేదలకు సంజీవని కొత్తగా ప్రవేశపెట్టిన స్మార్ట్ రేషన్ కార్డులు అని తిరుపతి పార్లమెంట్ బిసి సెల్ కార్యవర్గ సభ్యులు పాడి వెంకటసుబ్బయ్య యాదవ్ పేర్కొన్నారు.కొత్తగా ప్రవేశపెట్టిన స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం ఓజిలి మండలంలో పండుగ వాతావరణంలో ప్రారంభమైంది. సోమవారం ఓజిలిలో తిరుపతి పార్లమెంట్ బీసీ సెల్ కార్యవర్గ సభ్యులు పాడి వెంకటసుబ్బయ్య యాదవ్ ఆధ్వర్యంలో కొత్తగా ప్రవేశపెట్టిన స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు. ఓజిలి గ్రామంలో స్వయంగా తాసిల్దార్ పద్మావతితో కలిసి తిరుపతి పార్లమెంట్ బిసి సెల్ కార్యవర్గ సభ్యులు పాడి వెంకటసుబ్బయ్య యాదవ్ఇంటింటికీ వెళ్లి లబ్ధిదారులకు కార్డులను అందజేసి ఈ బృహత్తర కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ కొత్త కార్డుల ద్వారా లబ్ధిదారులు ఏ చౌకధర దుకాణంలోనైనా రేషన్ సరుకులు తీసుకునే వెసులుబాటు కలుగుతుందని స్పష్టం చేశారు. తాసిల్దార్ పద్మావతి మాట్లాడుతూ ఈ స్మార్ట్ కార్డులో ఉండే క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయడం ద్వారా లబ్ధిదారుడు ఎప్పుడు, ఎక్కడ సరుకులు తీసుకున్నాడనే సమాచారం నేరుగా ప్రభుత్వానికి చేరుతుందని, దీనివల్ల పంపిణీ వ్యవస్థలో పూర్తి పారదర్శకత సాధ్యమవుతుందని తాసిల్దార్ పద్మావతి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డీలర్ మల్లీశ్వరి, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## డీఎస్సీ ఫలితాలలో కుట్టి స్టడీ సర్కిల్ అభ్యర్థుల ప్రతిభ

- కూటమి ప్రభుత్వ ప్రోత్సాహంతో ఉత్తమ ఫలితాలు సాధించిన ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ విద్యార్థులు
- కుట్టి స్టడీ సెంటర్ నిర్వాహకులు పవన కుమారి రామకృష్ణ



**చిత్తూరు ప్రతినిధి, మేజర్‌న్యూస్:** కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన వెంటనే ఎన్నికల మునుపు ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలలో భాగంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేయాలని తొలి సంతకం చేశారు. ఇందులో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా 16,347 టీచర్ పోస్టులను విడుదల చేశారు. ఇందులో భాగంగా కూటమి ప్రభుత్వం బడుగు బలహీన వర్గాలైన ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ అభ్యర్థులకు ఉచిత డీఎస్సీ కోచింగ్ సదుపాయం కల్పించింది. ఈ మేరకు జిల్లా లోని సాంఘిక సంక్షేమ, మైనారిటీ సంక్షేమ శాఖ నుంచి ఎన్నిక కాబడిన విద్యార్థులతో పాటు, జనరల్ విద్యార్థులకు కుట్టి స్టడీ సర్కిల్ నందు డీఎస్సీ కోచింగ్ ఇవ్వడం జరిగింది.కాగా సోమవారం కుట్టి స్టడీ సర్కిల్ నిర్వాహకులు మీడియాతో మాట్లాడుతూ తమ కోచింగ్ సెంటర్లో రాయలసీమ జోన్ కు సంబంధించి కడప అనంతపురం కర్నూలు నెల్లూరు అభ్యర్థులు డీఎస్సీ కోచింగ్ కు రావడం జరిగిందని, వీరిలో ఎస్సీ ఎస్టీ మైనారిటీ జనరల్ అభ్యర్థులు 150 మందికి పైగా డీఎస్సీలో ఉత్తీర్ణత సాధించారని, పలమనేరు నియోజకవర్గం, ఎస్సీ వర్గానికి చెందిన రమేష్ జిల్లాలో ప్రథమ స్థానం సాధించగా, ఎస్టీ వర్గానికి చెందిన ప్రశాంత్ మూడవ స్థానం సాధించారని, జిల్లాలో గల ఏకైక ఉర్దు స్థానాన్ని, సబీనా రహమతునిస్సా సాధించగా, బయాలజీ విభాగంలో నరేంద్ర ఏడవ స్థానాన్ని సాధించడం జరిగిందన్నారు. ఉత్తమ ఫలితాల కోసం అనేకమంది అభ్యర్థులు కుట్టి స్టడీ సర్కిల్ నందు కోచింగ్ కు వస్తున్నారని, రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బాబు ప్రతి ఏటా డీఎస్సీ విడుదల చేయడం జరుగుతుందని తెలిపారని, కావున 2025 వ సంవత్సరం డీఎస్సీలో తక్కువ పర్సంటేజీతో అవకాశం కోల్పోయిన అభ్యర్థులు, నూతన అభ్యర్థులు సైతం డీఎస్సీ ద్వారా ఉద్యోగం పొందవచ్చునని, అలాగే తమ కోచింగ్ సెంటర్ నందు డీఎస్సీతో పాటు, కానిస్టేబుల్, గ్రూప్ టూ, సచివాలయ ఉద్యోగ అవకాశాల కోసం వచ్చింది ఇవ్వడం జరుగుతుందని తెలిపారు.

## స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ

**రేణిగుంట, మేజర్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పౌరసరఫరాల శాఖ ఆధ్వర్యంలో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని రాష్ట్ర వ్యాప్తంగా ప్రారంభిం చింది. ఇందులో భాగంగా సోమవారం రేణిగుంట పట్టణం లోని రేషన్ దుకాణంలో మండల తాసిల్దార్ చంద్రశేఖర్ రెడ్డి చేతులు మీదుగా రేషన్ షాప్ 9వ నంబర్ వద్ద లబ్ధిదారులకు కార్డులు అందజేశారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ మాట్లాడుతూ ప్రజలకు అందించే సరఫరాలో అవినీతి అక్రమాలు నియంత్రించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సీఎం చంద్రబాబు, సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ ప్రతిష్టాత్మకంగా ఈ కార్యక్రమానికి శ్రీకరం చుట్టారని తెలిపారు. ఈ కార్యక్రమంలో రేణిగుంట మండలం టీడీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## అవినీతి లెక్కలు చెప్పలేక సర్వసభ్య సమావేశం వాయిదా

**పెద్దపంజాణి, మేజర్‌న్యూస్:** నిధుల దుర్వినియోగం పై వైసిపి ఎంపీటీసీలు నిలదీస్తారనే భయంతోనే సోమవారం జరిగిన మండల సర్వసభ్య సమావేశాన్ని ఎంపీపీ అర్ధాంతరంగా ముగించారని వైసిపి ఎంపీటీసీ సభ్యులు పేర్కొన్నారు. సర్వసభ్య సమావేశానికి ఎంపీటీసీలు అందరూ హాజరైనా మండలంలో నిధులు దుర్వినియోగంపై వైసీపీ ఎంపీటీసీ సభ్యులు నిలదీయడంతో మండలంలో జరిగిన పనులపై లెక్కలు చెప్పాలని గట్టిగా నిలదీయడంతో లెక్కలు చెప్పలేక చేతులెత్తేసిన ఎంపీపీ, అధికారులు సమావేశాన్ని వాయిదా వేశారని వైసీపీ ఎంపీటీసీలు ఆరోపించారు. మండల సర్వసభ్య సమావేశం అర్ధాంతరంగా ఎంపీపీ రెడ్డప్ప ముగించడంతో ఎంపీడీవో కార్యాలయం ఎదుట జడ్పిటిసి సభ్యులు సుష్మా, వైస్ ఎంపీపీలు, బాబు, అంజమ్మ,జిల్లా కార్యదర్శులు తమ్మిరెడ్డి, శంకరప్ప, మండలం కన్వీనర్ బాగారెడ్డి ,మండలం వైకాపా సభ్యులు నిరసన తెలియజేశారు.



# 29 నుండి అగస్తీశ్వరస్వామివారి ఆలయంలో పవిత్రోత్సవాలు

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** నారాయణవనంలోని కల్యాణ వేంకటేశ్వరస్వామి ఆలయానికి అనుబంధంగా ఉన్న మరగదవల్లీ సమేత అగస్తీశ్వరస్వామివారి ఆలయంలో ఆగస్టు 29 నుండి 31వ తేదీల్లో పవిత్రోత్సవాలు ఘనంగా జరుగనున్నాయి. ఇందుకోసం ఆగస్టు 29వ తేదీ సాయంత్రం విఘ్నేశ్వర స్వామివారి పూజ, యాగశాల పూజ, అంకురార్పణ నిర్వహిస్తారు.ఇందులోభాగంగా ఆగస్టు 30న ఉదయం యాగశాల పూజ, పూర్ణాహుతి, సాయంత్రం యాగశాలలో పవిత్రోత్సవాలకు పూజ కార్యక్రమాలు నిర్వహిస్తారు. అదేవిధంగా ఆగస్టు 31న ఉదయం పూర్ణాహుతి, పట్టుపవిత్రాల సమర్పణ నిర్వహిస్తారు.

**ఆలయ ప్రాశస్త్యం...** ఆలయ చరిత్రను పరిశీలిస్తే నారాయణవనం ప్రాంతాన్ని పరిపాలించిన శ్రీ పద్మావతీదేవి తండ్రి అయిన శ్రీ ఆకాశ మహారాజు పితామహులు ఈ ఆలయాన్ని నిర్మించినట్టు పురాణాల ద్వారా తెలుస్తోంది. ఇక్కడ అగస్తీశ్వరస్వామివారు స్వయంభువుగా వెలిశారు. స్వామివారి లింగాకారానికి పీఠభాగం అనగా పానవట్టాన్ని అమర్చి వేద ఆగమశాస్త్ర ప్రకారం శ్రీ అగస్త్య మహర్షులవారు ప్రతిష్ఠ చేసి పూజించినందువల్ల స్వామివారికి అగస్తీశ్వరస్వామి అని పేరు వచ్చింది.



**పరాశరేశ్వరస్వామివారి ఆలయంలో...** నారాయణవనం కల్యాణ వేంకటేశ్వరస్వామి వారి ఆలయానికి అనుబంధంగా ఉన్న పరాశరేశ్వరస్వామి వారి ఆలయంలో సెప్టెంబరు 4 నుండి 6వ తేదీ వరకు పవిత్రోత్సవాలు జరుగనున్నాయి. ఇందులోభాగంగా సెప్టెంబరు 4న సాయంత్రం అంకురార్పణ నిర్వహిస్తారు. సెప్టెంబరు 5న యాగశాలలో పవిత్రమాలలకు పూజలు, రక్షాబంధనం నిర్వహిస్తారు. అదేవిధంగా సెప్టెంబరు 6న ఉదయం మహా పూర్ణాహుతి, యాగశాలపూజ, పట్టుపవిత్రాలను స్వామి, అమ్మవార్లు, పరివార దేవతలకు సమర్పిస్తారు.

# మంత్రిని కలిసిన పుష్పావతి యాదవ్

**తిరుపతి క్రైమ్, మేజర్‌న్యూస్:** తిరుపతి పర్యటనకు విచ్చేసిన పౌరపాలక శాఖ మంత్రి నారాయణను సోమవారం తుడా కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకురాలు, క్లస్టర్ ఇన్‌చార్జ్ పుష్పావతియాదవ్ మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో ఘనంగా సత్కరించారు. ఆమెతోపాటు మంత్రిని కలిసిన వారిలో రాష్ట్ర గ్రీనరీ అండ్ బ్యూటిఫికేషన్ కార్పొరేషన్ చైర్మన్ సుగుణమ్మ, తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి, డిప్యూటీ మేయర్ ఆర్‌సి మునికృష్ణలు ఉన్నారు.



# ముఖ్యమంత్రి పర్యటనకు స్థల పరిశీలన

**కుప్పం, మేజర్‌న్యూస్:** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఈ నెల 29, 30 తేదిల్లో కుప్పం నియోజకవర్గంలో పర్యటించనున్నారు. ఈ మేరకు సభా వేదిక, హెలీప్యాడ్ కోసం అధికారులు సోమవారం స్థల పరిశీలన చేశారు. సీఎం పర్యటన ఏర్పాట్లపై చర్చించారు. కుప్పం మున్సిపాలిటీ పరిధిలోని 8వ వార్డు పరమసముద్రం చెరువు నందు హంద్రీనీవా పనులను పరిశీలించిన చిత్తూరు కలెక్టర్ సుమిత్ కుమార్, ఎస్పీ మణికంఠ, హెచ్‌ఎంఎస్ అధికారులు ఎస్ఈ, డీఈఈ, మున్సిపల్‌కమిషనర్ శ్రీనివాస్, అర్బన్‌సీఐ శంకరయ్య, రూరల్ సీఐ మల్లేష్ యాదవ్, మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ జిమ్ దాము, నియోజకవర్గం మైనార్టీ అధ్యక్షుడు జాకీర్, కౌన్సిలర్ గణపతి, టిడిపి నాయకులు ప్రతాప్ సింహ పాల్గొన్నారు.



# కలెక్టర్ ఫేస్‌బుక్ హ్యాక్ చేసిన ఆగంతకులు

## రెండవ పట్టణ సిఐ నెట్టికంటయ్య

**చిత్తూరు ప్రతినిధి, మేజర్‌న్యూస్:**

చిత్తూరు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఫేస్బుక్ అకౌంట్ ఐడిని కొందరు హ్యాకర్లు హ్యాక్ చేసి.. ఫేక్ ప్రొఫైల్ ఐడి ద్వారా డబ్బులు కాజేసిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. వివరాల్లోకి వెళితే ఆగస్టు 22వ తేదీన కలెక్టర్ ఫేస్బుక్ ఐడిని కొంతమంది హ్యాకర్లు హ్యాక్ చేశారు.. హ్యాక్ చేసిన ఐడి తో.. కలెక్టర్ సుమిత్ కుమార్ మిత్రులను నగదు ఇవ్వాల్సిందిగా విజ్ఞప్తి చేస్తూ సందేశాలు పంపారు. అయితే దీనిని నమ్మిన కలెక్టర్ స్నేహితులు కొంతమేర డబ్బులు కూడా హ్యాకర్లుకు పంపిన అకౌంట్లో జమ చేశారు. ఇదే విషయం కలెక్టర్ దృష్టికి రావడంతో వెంటనే చిత్తూరు టూ టౌన్ పోలీస్ స్టేషన్లో కలెక్టర్ ఏ ఓ. వాసుదేవన్ ఫిర్యాదు చేశారు. ఈమేరకు టూ టౌన్ సీఐ నెట్టికంటయ్య కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. త్వరలోనే హ్యాకర్లను అదుపులోకి తీసుకుంటామని ఆయన మీడియాకు వెల్లడించారు.




జనం కోసమే

సూర్య

మీ అభిప్రాయాలే మా కథనాలు
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు, ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం.
మరింత సమాచారం అందించాల్సిన వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్త ంగా తెలియచేయాలని, మీకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని తెలియచేస్తున్నాం.

కె.సురేష్‌బాబు (బ్రాంచ్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 9346318232
ఎన్.లక్ష్మినారాయణ (రీజనల్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 6301107116


# ఉత్సాహభరితంగా క్రీడా పోటీలు

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:**

అమరావతి ఛాంపియన్షిప్ రాష్ట్రస్థాయి పోటీలో భాగంగా రెండవ రోజు తారకరామా స్టేడియంలో చేపట్టిన క్రీడా పోటీలు ఉత్సాహపరితంగా సాగాయి. ఎస్వీ స్కూల్ క్యాంపస్, ఎస్వీయూ ఫిజికల్ ఎడ్యుకేషన్ డిపార్ట్‌మెంట్, శ్రీనివాస స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో జరిగిన వివిధ క్రీడాపోటీలను శాప్ చైర్మన్ అనిమిని రవినాయుడు సోమవారం పర్యవేక్షించారు. తొలుత ఎస్వీ స్కూల్ క్యాంపస్‌లో జరిగిన ఆర్చరీ పోటీల్లో 4జోన్లు నుంచి 89మంది మెన్ అండ్ ఉమెన్ ఆర్చర్‌లు పోటీల్లో పాల్గొని తమ ప్రతిభను చాటుకున్నారు. కాంపౌండ్, రికర్వ్, ఇండియన్ రౌండ్ విభాగాల్లో జరిగిన పోటీలను శాప్ డైరెక్టర్లతో కలిసి శాప్ చైర్మన్ పర్యవేక్షించారు. ఎస్వీయూ తారకరామా స్టేడియంలో రెండవ రోజు జరిగిన అథ్లెటిక్స్ పోటీలను వీక్షించారు. ఈ పోటీల్లో 4 జోన్ల నుంచి 80మంది మెన్ అండ్ ఉమెన్ అథ్లెట్‌లు పాల్గొన్నారు. 100 మీటర్స్, 400 మీటర్స్, 800 మీటర్స్, లాంగ్ జంప్, షాట్‌పుట్ ఈవెంట్‌లో అథ్లెట్‌లు తమదైన శైలిలో ప్రతిభ కనబరిచారు.

**రసవత్తరంగా బాక్సింగ్ పోటీలు...** ఎస్వీయూలోని ఫిజికల్ ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్ ఇండోర్ హాలులో బాక్సింగ్‌పోటీలు రసవత్తరంగా జరిగాయి. శాప్‌చైర్మన్ నాయుడు అధ్యక్షతన ప్రారంభించిన బాక్సింగ్ పోటీలను జిల్లా కలెక్టర్ ఎస్.వెంకటేశ్వర్, టీటీడీబోర్డుసభ్యులు పనబాకలక్ష్మి, యాదవ్ కార్పొరేషన్‌చైర్మన్ నర్సింహ యాదవ్, టీడీపీ మీడియా కోఆర్డినేటర్ శ్రీధర్ వర్మ ముఖ్యఅతిథులుగా పాల్గొని బాక్సింగ్ పోటీలను ప్రారంభించారు. మెన్‌బాక్సింగ్‌లో 42మంది, ఉమెన్ బాక్సింగ్‌లో 39మంది పాల్గొని పంచ్‌లతో విరుచుకుపడ్డారు. అనంతరం వెయిట్ కేటగిరీలో గెలుపొందిన బాక్సర్‌లకు ప్రశంసాపత్రాలను అందజేశారు.

**ఆకట్టుకున్న కబడ్డీ, వాలీబాల్, ఆర్చరీ పోటీలు...** ఎస్వీ క్యాంపస్ స్కూల్ గ్రౌండులో వాలీబాల్ పోటీలు, ఆర్చరీ పోటీలు, రసవత్తరంగా సాగుతూ ప్రత్యేకంగా ఆకట్టుకున్నాయి. అలాగే శ్రీశ్రీనివాస స్పోర్ట్స్ కాంప్లెక్సులో చేపట్టిన కబడ్డీ పోటీలు కోట పోటీగా జరిగాయి. సాయంత్రం జోన్-3, జోన్-2 టీముల మధ్య వాలీబాల్ మ్యాచ్, జోన్-1, 2 పురుషులబృందం మధ్య తలపెట్టిన కబడ్డీ పోటీలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో శాప్ డైరెక్టర్లు రవీంద్రనాథ్, సంతోష్ కుమార్, రజినీ పాల్గొన్నారు.








విలేకరులు కావలెను

నేటి దినపత్రిక సూర్యలో చిత్తూరు జిల్లాలోని కింది మండలాల్లో పనిచేయుటకు ఉత్సాహవంతులైన, యువకులు విలేకరులుగా కావలెను.

పూతలపట్టు నియోజకవర్గం :
1.బంగారుపాళ్యం, 2.పూతలపట్టు

కుప్పం నియోజకవర్గం :
1. రామకుప్పం.

పలమనేరు నియోజకవర్గం :
1.గంగవరం, 2.బైరెడ్డిపల్లి

కె.సురేష్‌బాబు (బ్రాంచ్ మేనేజర్) ఫోన్ నెంబర్: 9346318232
ఎన్.లక్ష్మినారాయణ (రీజనల్ మేనేజర్) ఫోన్ నెంబర్: 6301107116

# గ్రామీణ ప్రాంతాలు ఆపద్బాంధవుడు సురేంద్ర కుమార్ రెడ్డి - తొట్టంబేటి రాకేష్

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** వినాయక చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్‌టి సురేంద్ర కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో రెండు జిల్లాలలో కినాయి చవితి పండుగకు 1500 గ్రామాలకు వినాయక విగ్రహాలు పంపిణీ చేయడం జరుగుతున్నది. ఏడాదిలో తొలి పండుగ వినాయక చవితి అని ప్రతి వినాయక చవితికి గ్రామీణ ప్రాంత యువతకు సొంత నిధులు వెచ్చించి విగ్రహాలు ఉచితంగా అందిస్తున్న సురేంద్ర కుమార్ రెడ్డి సేవా తత్వం అభినందనీయమని నారాయణపురం గ్రామానికి చెందిన యువత నాయకుడు తొట్టంబేటి రాకేష్ పేర్కొన్నారు. సోమవారం ఉదయం పట్టణంలోని రోటరీ క్లబ్ ఆవరణంలో ఉచిత బొమ్మల ప్రక్రియకు టోకెన్ సిస్టంకు ప్రక్రియ ద్వారా శ్రీకారం చుట్టారు. ఈ కార్యక్రమానికి భాజపా మాజీ జిల్లా అధ్యక్షులు డాక్టర్ చంద్రప్ప, కండ్రిగ ఉమా, తిరుమల తిరుపతి దేవస్థానం ధర్మ పరిషత్ సభ్యులు రాజకుమార్ , గోపి తదితర అతిథులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ 19 సంవత్సరాలుగా ప్రతి సంవత్సరం ఐదు బొమ్మలు లెక్కన పెంచుకుంటూ నేడు 15 వందలు బొమ్మలు స్థానిక ప్రాంతాలే కాకుండా తిరుపతి, వెంకటగిరి, నాయుడుపేట, సత్తి వేడు, వరదయ్యపాలెం ప్రాంతాల్లో ఉన్న అన్ని గ్రామీణ ప్రాంతాల్లో సుమారు 12వేల రూపాయలు విలువ చేసే పది అడుగుల బొమ్మలు ఉచితంగా అందించడం అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా గ్రామీణ ప్రాంత యువకులు అధిక సంఖ్యలో పాల్గొని సురేంద్ర కుమార్ రెడ్డిని గజమాలలు, శాలువలతో సత్కరించి వినాయక చవితి శుభాకాంక్షలు తెలియజేస్తూ గ్రామాలకు విచ్చేసి స్వామివారి ఆశీస్సులు పొందాలని కోరారు.



# బదిలీ అయిన ఉపాధ్యాయులను ఘన సన్మానం

**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** మండలంలోని కేఎం పురం పంచాయతీలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులుగా పనిచేస్తూ పదోన్నతి వెళ్లిన వారిని, బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులను సోమవారం ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.



# రేషన్ వ్యవస్థను ప్రక్షాళన చేసేలా స్మార్ట్ రేషన్ కార్డులు



**ఓజిలి,మేజర్ న్యూస్:** రేషన్ అక్రమాలకు తావు లేకుండా ఎన్డీఏ ప్రభుత్వం స్మార్ట్ కార్డులను ప్రవేశపెట్టిందని రేషన్ సరకుల పంపిణీలో అక్రమాలకు చెక్ పెడుతూ, రేషన్ వ్యవస్థను ప్రక్షాళన చేసేలా లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులు కూటమి ప్రభుత్వం పంపిణీ చేస్తుందని గుర్రంకొండ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కొండూరు సురేష్ రాజు పేర్కొన్నారు. సోమవారం ఓజిలి మండలంలోని గుర్రంకొండ గ్రామంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు సురేష్ రాజు , వీఆర్వో తిరుపాల్ చేతుల మీదుగా కూటమి ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన స్మార్ట్ రేషన్ కార్డులను ప్రజలకు వారి చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నాయకులు కొండూరుసురేష్ రాజు మాట్లాడుతూ నేడు రాష్ట్రంలో పండుగ వాతావరంలో స్మార్ట్ రేషన్ కార్డ్స్ పంపిణీ జరుగుతుందన్నారు.. రేషన్ పంపిణీలో అక్రమాలు అరికట్టడానికి స్మార్ట్ కార్డులు అందుబాటులోకి కూటమి ప్రభుత్వం తీసుకొచ్చిందన్నారు.లబ్దిదారులకు ఉపయోగపడేవిధంగా కొత్తగా స్మార్ట్ రేషన్ కార్డులను ప్రభుత్వం అందజేస్తోందని ప్రభుత్వం రేషన్ పంపిణీ మరింత పారదర్శంగా జవాబుదారీతనంగా నిర్వహించాలని లక్ష్యంతో పాత కార్డులు స్థానంలో రాజముద్రతో ఏటీఎం కార్డు సైజులో ముద్రించి క్యూఆర్ కోడ్ కలిగిన కొత్త రేషన్ కార్డులను అందుబాటులోకి తీసుకు రావడం అభినందనీయమనిరేషన్ పంపిణీలో అక్రమాలు అరికట్టడానికి రాష్ట్ర ప్రభుత్వం స్మార్ట్ కార్డులు అందుబాటులోకి తీసుకురావడం జరిగిందని నాయకులు సురేష్ రాజు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ప్రజలు, తెలుగుదేశం పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కొనతనేరి పంచాయతీలో రేషన్ కార్డులు పంపిణీ



**తొట్టంబేడు మేజర్‌న్యూస్ :** శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల సుధీర్ రెడ్డి సూచన మేరకు తొట్టంబేడు మండల అధ్యక్షులు రావిళ్ళ మునిరాజ నాయుడు ఆధ్వర్యంలో కొనతనేరి పంచాయతీ ఇలాగనూరు, గురప్ప నాయుడు కండ్రిగ గ్రామంలో స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో యూనిట్ ఇంచార్జ్ లెక్కల మురళి నాయుడు, అయ కట్టు చైర్మన్ దావులూరు సుశేకర్ నాయుడు, డీలర్ భానుమతి బూత్ ఇంచార్జి సింగమాల భాస్కరయ్య, సీనియర్ నాయకులు శంకర్ నాయుడు, గుడ్ల ఉష, వెంకటకృష్ణయ్య, బూదేవి, ఈడూరు రామయ్య, ఈడూరు సుబ్రహ్మణ్యం, పానకం మునిరత్నం, రవణమ్మ, ఈడూరు సురేష్, సచివాలయం సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

# సీఎం చంద్రబాబు నాయుడు చూపిన చొరవ ప్రశంసనీయం

**- బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి అట్లూరి శ్రీనివాసులు...**



**చిత్తూరుఅర్బన్ మేజర్‌న్యూస్ :** రాష్ట్ర ప్రజలు ఉత్సవమయ వాతావరణంలోకి అడుగుపెడుతున్న వేళ, కూటమి ప్రభుత్వం తీసుకున్న ఒక కీలక నిర్ణయం అందరిలో ఆనందాన్ని నింపింది. వినాయక చవితి ఉత్సవాలు, రాబోయే దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు, దుర్గా పందిళ్లలో జరిగే వేడుకలకు ఉచిత విద్యుత్ సరఫరా చేయనున్నట్టు సీఎం చంద్రబాబు నాయుడు ప్రకటించారు. ఈ నిర్ణయం భక్తులు, ఉత్సవ సమితులు ఎదుర్కొనే ఆర్థిక భారాన్ని తగ్గించడమే కాకుండా పండుగల సాఫల్యానికి తోడ్పడనుందనే అభిప్రాయాన్ని నగర ప్రజలు వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా చిత్తూరు నగర గణేష్ ఉత్సవ సమితి సభ్యులు, బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి అట్లూరి శ్రీనివాసులు మాట్లాడుతూ "ప్రజల ఆచార సంప్రదాయాలను, పండుగల ప్రాముఖ్యతను గౌరవిస్తూ ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం ఎంతో సంతోషకరం.

# టిడిపి అధికారంలో మహిళలకే పెద్దపీట

**- ఎమ్మెల్యే డాక్టర్ పాశం సునీల్ కుమార్**



**వాకాడు మేజర్‌న్యూస్:** వాకాడు టిడిపి పాలనలో మహిళలకి ఉచిత పథకాలుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పెద్దపీట వేశారని గూడూరు శాసనసభ్యులు డాక్టర్ పాశం సునీల్ కుమార్ అన్నారు. సోమవారం శ్రీ శక్తి ఆధ్వర్యంలో ఏపిఎం పోలమ్మ ఆధ్వర్యంలో సూపర్ సిక్స్- సూపర్ హిట్ కార్యక్రమంలో వాకాడు బ్యారేజ్ నుండి పొదుపు మహిళలతో అశోక పిల్ల సెంటర్ వరకు భారీగా ర్యాలీ చేపట్టి అశోక స్థూపం వద్ద ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు చిత్రపటానికి ఎమ్మెల్యే సునీల్ కుమార్ పాలాభిషేకం చేపట్టారు. ఈ సందర్భంగా శ్రీ శక్తి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్యే సునీల్ కుమార్ మాట్లాడుతూ ఎన్డీఏ ఓటమిలో చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్ చెప్పిన విధంగా సూపర్ సిక్స్ పథకాలు అమలు చేశారన్నారు, మహిళలకు ఉచిత గ్యాస్, ఉచిత బస్సు, తల్లికి వందనం, ఒక్కొక్కటిగా చెప్పిన విధంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు చేశారన్నారు, రైతులకు రైతు భరోసా వేశారన్నారు, వైఎస్ఆర్సిపి ప్రభుత్వం హయాంలో చేయలేని పనులన్నీ తాను చేశానని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ కన్వీనర్ మధు రెడ్డి, మాజీ ఏఎంసి చైర్మన్ మనోజ్ కుమార్ రెడ్డి, బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు పురుషోత్తం రెడ్డి, చిరంజీవి అమ్మ, వివిధ శాఖల అధికారులు, కోట,వాకాడు చిట్టమూరు, గూడూరు మండలాల టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తా...

**వాకాడు మేజర్‌న్యూస్ :** వాకాడు ఏఎంసి పరిధిలోని రైతుల అభివృద్దే ధ్యేయంగా పనిచేస్తామని వాకాడు వ్యవసాయ మార్కెటింగ్ నూతన చైర్మన్, వైస్ చైర్మన్ లు ప్రమీల, దువ్వూరు మధుసూదన్ రెడ్డి లు అన్నారు. సోమవారం వాకాడు ఏఎంసి కార్యాలయం ఆవరణంలోని ఏఎంసి శాఖ ఏ డి ఆధ్వర్యంలో ప్రమాణ స్వీకార మహోత్సవ కార్యక్రమం లో నూతన ఏఎంసి చైర్మన్ దార ప్రమీల, ఏఎంసి వైస్ చైర్మన్ గా దువ్వూరు మధుసూదన్ రెడ్డి, కోట వాకాడు చిట్టమూరు



మండలాల డైరెక్టర్ల చేత ప్రమాణస్వీకారం చేయించారు. నూతనంగా ఎన్నుకున్న చైర్మన్ ప్రమీల మాట్లాడుతూ మార్కెట్ పరిధిలోని రైతుల అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తానన్నారు. వైస్ చైర్మన్ దువ్వూరు మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ మార్కెట్ పరిధిలోని కోట, వాకాడు, చిట్టమూరు మండలాల్లో రైతులకు కావాల్సిన కనీస మౌలిక సదుపాయాలు కల్పిస్తామన్నారు, గూడూరు ఎమ్మెల్యే సునీల్ కుమార్ సహకారంతో గోడౌన్ లు నిర్మిస్తామన్నారు. గూడూరు ఎమ్మెల్యే సునీల్ కుమార్ మాట్లాడుతూ కష్టపడిన వారికే పదవులు వచ్చాయని, మార్కెట్ కమిటీకి అన్ని విధాలుగా అభివృద్ధికి సహకరిస్తానని తెలిపారు. ఈ మహోత్సవ కార్యక్రమంలో నాయకులు నల్లపురెడ్డి జగన్మోహన్ రెడ్డి, పాపా రెడ్డి మనోజ్ కుమార్ రెడ్డి, దువ్వూరు మధుసూదన్ రెడ్డి, పురుషోత్తం రెడ్డి,పలగాటి భాస్కర్ రెడ్డి, కిషోర్ నాయుడు దశరథ రామిరెడ్డి, దువ్వూరు అజిత్ కుమార్ రెడ్డి, %౦౯% జలీల్ అహ్మద్, మధు యాదవ్, దార సురేష్, శంషుద్దీన్, శీలం కిరణ్ కుమార్, కృష్ణ మూర్తి, శ్రావణి రెడ్డి, తీగల చంద్రశేఖర్, శ్రీపతి బాబు,కోట, వాకాడు, చిట్టమూరు మండలాల టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# అర్ధాంతరంగా ముగిసిన పెద్దపంజాణి మండల సర్వసభ్య సమావేశం

**పెద్దపంజాణి, మేజర్ న్యూస్:** ఎలాంటి చర్చలకు తావు లేకుండానే పెద్దపంజాణి మండల సర్వసభ్య సమావేశం అర్ధాంతరంగా ముగిసింది. పెద్దపంజాణి మండల సర్వసభ్య సమావేశం సోమవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మధ్యాహ్నం మూడు గంటలకు జరిగింది. స్థానిక ఎంపీపీ రెడ్డప్ప అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో తాను దళితుడని అవమానించి స్థానికంగా ఉన్న కొందరు తనపై తప్పుడు నివేదికలు అందించి వైసిపి పార్టీ నుంచి తనని సస్పెండ్ చేయడం తనకు చాలా బాధ కలిగించిన విషయమని దీంతో సభను ముగిస్తున్నట్లు ఎంపీపీ రెడ్డప్ప ప్రకటించారు. దీంతో పెద్దపంజాణి మండల సర్వసభ్య సమావేశం ఎలాంటి ప్రగతి నివేదికలు, ఎలాంటి చర్చలకు తావు లేకుండా అర్ధాంతరంగా ముగిసింది. సభ ప్రారంభమైన వెంటనే వైసీపీ ఎంపీటీసీలు ఒక కోటి ఒక లక్ష రూపాయలు విలువ చేసే పనులు ఎంపీటీసీల అనుమతులు



లేకుండానే పనులు జరిపించారని దీనికి సరైన సమాధానం చెప్పాలని పట్టుబట్టారు. అనంతరం వీరప్పల్లి ఎంపీటీసీ సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ వైసిపి హయాంలో ఏకైక తెలుగుదేశం పార్టీ ఎంపీటీసీగా ఉన్న తనను అవమానించారని ఇప్పుడు మాత్రం వైసీపీ ఎంపీటీసీలు సభా మర్యాదలు, ప్రోటోకాల్ గురించి మాట్లాడడం దయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉందని ఎద్దేవా చేశారు. సమావేశం అర్ధాంతరంగా ముగిసిన వెంటనే వైసీపీ ఎంపీటీసీలు ఎంపీడీవో కార్యాలయం ఎదురుగా బైటాయించి సర్వసభ్య సమావేశం అర్ధాంతరంగా ముగించిన ఎంపీపీకి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. మండల పరిధిలో వివిధ శాఖలలో జరిగిన అవకతవకలు బయటపడతాయని అర్ధాంతరంగా సర్వసభ్య సమావేశాన్ని ముగించారని నినాదాలిచ్చారు. అనంతరం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఎంపీపీ రెడ్డప్ప, డిప్యూటీ ఎంపీడీవో శారదా దేవి మాట్లాడుతూ 99 లక్షల ఇరవై రెండు వేల రూపాయలతో మండలంలో 47 పనులకు గాను 42 పనులు పూర్తి చేశామని ఐదు పనులను ఇంకా మొదలు పెట్టలేదని విలేకరులకు తెలిపారు. పూర్తిగా ఎంపీటీసీల ఎజెండా ఆమోదంతో అభివృద్ధి పనులను చేసినట్లు డిప్యూటీ ఎంపీడీవో పేర్కొన్నారు. ఈ సమావేశంలో తాసిల్దార్ హనుమంతు, పెద్దపంజాణి వ్యవసాయ పరపతి సంఘం అధ్యక్షులు శ్రీరాములు, జడ్పిటిసి సుష్మ, ఎస్సై ధనుంజయ రెడ్డి, అన్ని శాఖల అధికారులు, ఎంపీటీసీలు, సర్పంచులు, శాశ్వత ఆహ్వానితులు పాల్గొన్నారు.

# స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ కార్యక్రమంలో గాలి మురళి నాయుడు

**తొట్టంబేడు, మేజర్ న్యూస్:** శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి సూచనలు మేరకు తొట్టంబేడు మండలం కొణతనేరి గ్రామపంచాయతీలో కూటమి ప్రభుత్వం పిలుపు మేరకు స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని, గ్రామస్తులకు కార్డులు పంచుతూ, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు గాలి మురళి నాయుడు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీల్లో భాగంగా ఒక్కొక్కటి నెరవేరుస్తూ ముందుకు పోతున్న ప్రభుత్వం తెలుగుదేశం పార్టీ అని, అర్హులైన వారందరినీ రెవిన్యూ అధికారులు గుర్తించి త్వరలో రేషన్ కార్డులు మంజూరు చేస్తారని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గాలి బాలాజీ నాయుడు, డీలర్ చంద్రశేఖర్ నాయుడు, సంద్ర రామ్మూర్తి నాయుడు, దామా వెంకట సుబ్బానాయుడు, సంద్ర మురళి,వెటర్నరీ డాక్టర్ ప్రియాంక మరియు సిబ్బంది ధనంజయలు, రెవిన్యూ సిబ్బంది చైతన్య, జగదీష్, పంచాయతీ కార్యదర్శి చంద్రిక, విజయమ్మ తదితర గ్రామస్తులు పాల్గొన్నారు.



## భక్తిశ్రద్ధలతో వినాయక చవితి వేడుకలను జరుపుకోండి

**రామచంద్రపురం, మేజర్‌న్యూస్:** రామచంద్రపురం మండలంలోని ప్రజలకు భక్తిశ్రద్ధలతో వినాయక చవితి వేడుకలను జరుపుకోవాలని ఎస్సై మురళీమోహన్ నిర్వాహకులకు సూచించారు సోమవారం వెలుగు కార్యాలయంలో తాసిల్దార్ మధుసూదన్ రావు విద్యుత్ శాఖ ఏఈ గిరిబాబుతో కలిసి అందజేశారు. రామచంద్రపురం మండల తాసిల్దార్ మధుసూదన్‌రావు మాట్లాడుతూ వినాయక మండపాలు వద్ద తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు విద్యుత్ దీపాలు విగ్రహ ప్రతిష్ట అలంకరణ తదితర సమయాల్లో పాటించవలసిన నియమాలను తెలిపారు.



## వినాయక చవితి మండపాల నిర్వాహకులతో డీఎస్పీ సమావేశం

**రేణిగుంట, మేజర్‌న్యూస్:** రాబోయే వినాయక చవితి పండుగను ప్రతి ఒక్కరు భక్తి శ్రద్ధలతో, ప్రశాంతంగా ఎటువంటి గందరగోళాలు లేకుండా జరుపుకోవాలని చవితి మండపాలు నిర్వాహకులకు రేణిగుంట డీఎస్పీ శ్రీనివాస్ రావు అర్బన్ సీఐ జయచంద్ర తెలిపారు. సోమవారం రేణిగుంట పట్టణ పరిధిలో మండపాల నిర్వాహకులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ మండపాల దగ్గరికి వచ్చే భక్తులతో ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా చూసుకోవాల్సిన బాధ్యత మండపాల నిర్వాహకులకు తెలిపారు. అలాగే ప్రతి ఒక్కరూ పోలీసుల అనుమతి తీసుకోవాలని సూచించారు.



## ఉపాధ్యాయుడిచే క్రీడా సమదుస్తులు పంపిణీ

**చౌడేపల్లి రూరల్, మేజర్‌న్యూస్:** క్రీడలను ప్రోత్సహించాలనే ఉద్దేశంతో పాఠశాలకు చెందిన ఉపాధ్యాయుడు విద్యార్థులకు క్రీడ సమదుస్తులను పంపిణీ చేశారు. మండలంలోని పంచాయతీ కేంద్రం చారాల ఉన్నత పాఠశాలకు చెందిన ఫిజికల్ సైన్స్ మాస్టారు అల్లూరి శరత్‌చంద్ర అదే పాఠశాలకు రూ.10వేలు విలువచేసే క్రీడా సమదుస్తులను విద్యార్థులకు పాఠశాలకు అందించారు. దీంతో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రేణుక, ఉపాధ్యాయులు ఆయనను సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.





## స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ

**ఏర్పేడు మేజర్‌న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ కార్యక్రమం ఏర్పేడులో జరిగింది. తహసీల్దారు ఎం భార్గవి అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు నాగరాజు నాయుడు, సీనియర్ నాయకులు ధనంజయల నాయుడు, మోహన్ రావు, గాలి కృష్ణవేణి, తదితరులు పాల్గొన్నారు.

## నశాముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమం

**పుంగనూరు మేజర్‌న్యూస్:** పట్టణంలోని శుభారం డిగ్రీ కళాశాలలో సోమవారం నశా ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం కళాశాల ప్రిన్సిపల్ శ్రీనివాసులు ఆధ్వర్యంలో సిఐ సుబ్బరాయుడు అధ్యక్షతన నిర్వహించారు. సిఐ మాట్లాడుతూ విద్యార్థులకు మత్తు పదార్థాలు వాడడం వల్ల కలిగే నష్టాలను గురించి వివరించారు. విద్యార్థులుమత్తు పదార్థాలకు దూరంగా ఉండాలన్నారు.




## ఓబిసి సమావేశంలో శ్రీకాళహస్తి కాంగ్రెస్ నాయకులు

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఓబిసి అధ్యక్షులు సొంటి నాగరాజు అధ్యక్షతన తిరుపతి జిల్లా డిసిసి అధ్యక్షులు బాలగురవం బాబు ఆధ్వర్యంలో విజయవాడ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సోమవారం రాష్ట్రస్థాయి కాంగ్రెస్ ఓబిసి సమావేశంనకు హాజరైన తిరుపతి జిల్లా కాంగ్రెస్ నాయకులు. శ్రీకాళహస్తి నాయకులు పాల్గొన్నారు. రాష్ట్ర అధ్యక్షులు సొంటి నాగరాజు మాట్లాడుతూ ఓబీసీలందరు ఏకమై కలిసికట్టుగా రాజ్యాధికారం వైపు అడుగు వేయాలని, ఓబీసీలు అభ్యున్నతి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని తెలిపారు. డిసిసి అధ్యక్షులు మాట్లాడుతూ రాబోయే రోజులు కాంగ్రెస్ పార్టీ వేనని బీసీల రిజర్వేషన్ పట్ల కాంగ్రెస్ పార్టీకి మాత్రమే చిత్తశుద్ధి ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త తలపా దామోదరం రెడ్డి, సర్వేపల్లి నియోజకవర్గం సమన్వయకర్త బల్ల హరి, గూడూరు నియోజకవర్గ సమన్వయకర్త భాస్కర్, జిల్లా ప్రధాన కార్యదర్శి కలిందర్, బాలరాజు రెడ్డి, జిల్లా యువజన అధ్యక్షులు సీతారాం, జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ ఫయాజ్, జిల్లా అధికార ప్రతినిధి పర్వతాల శ్రీను గౌడ్, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు బాబు, శ్రీకాళహస్తి మండల అధ్యక్షులు సురేంద్ర రెడ్డి, తడ మండలం అధ్యక్షులు భాస్కర్ రెడ్డి, హరి, రవి, వినోద్, ఇళయరాజా, మురళి, మనీ, రాజిక్ పాల్గొన్నారు.



## కమిటీ ఆమోదం మేరకు హథీరాంజీ మఠంభవనం కూల్చివేతపై పునరాలోచన

### జిల్లా కలెక్టర్ డా ఎస్.వెంకటేశ్వర్

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** తిరుపతి, గాంధీ రోడ్డులో గల హథీరాంజీ మఠం భవనం కూల్చివేతపై కమిటీ నిర్ణయం మేరకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ డా.ఎస్. వెంకటేశ్వర్ తెలిపారు. సోమవారం స్థానిక కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాలు నందు పురాతనమైన హథీరాంజీ భవనం కూల్చడంపై నగరపాలక సంస్థ కమిషనర్ మౌర్య, ప్రజా ప్రతినిధులు, దుకాణదారులతో కలెక్టర్ సమావేశం నిర్వహించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. గాంధీ రోడ్డులో గల హథీరాంజీ మఠం భవనం ప్రత్యక్షంగా పరిశీలించడం జరిగిందని తెలిపారు. పరిశీలన అనంతరం పగుళ్ళు ఏర్పడిన ప్రాంతాలను తప్పనిసరిగా పునర్నిర్మాణం, కూల్చివేత పై మరోసారి కమిటీ నిర్ణయం మేరకు తగు పునరాలోచన తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. భవిష్యత్తులో ఎటువంటి ఇబ్బందులు లేకుండా మంచిగా నిర్మాణం చేపట్టడం జరుగుతుందని తెలిపారు. ఈ సమావేశంలో రాష్ట్ర యాదవ కార్పొరేషన్ చైర్మన్ నరసింహ యాదవ్, గ్రీనరీ అండ్ బ్యూటిఫికేషన్ బోర్డు చైర్మన్ సుగుణమ్మ, రాష్ట్ర అర్బన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ వూకా విజయకుమార్, డిప్యూటీ మేయర్ ఆర్.సి.మునికృష్ణ, మఠం ఏవో బాపిరెడ్డి, రెవెన్యూ ఆఫీసర్ సేతుమాధవ్, తదితరులు పాల్గొన్నారు.




## తిరుపతి కలెక్టరేట్‌లో లేఅవుట్ రెగ్యులైజేషన్ స్కీంపై అవగాహన

### లైసెన్స్ టెక్నికల్ పర్సన్స్‌కు అక్రమ లేఔట్స్‌పై అవగాహన

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** తిరుపతి కలెక్టరేట్ సమావేశ మందిరంలో లైసెన్స్ టెక్నికల్ పర్సన్స్‌కు లేఅవుట్ రెగ్యులైజేషన్ స్కీంపై ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ శ్రీవెంకటేశ్వర్ తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. తుడా వైస్ చైర్మన్ శుభం బాన్సల్ తుడా సెక్రటరీ శ్రీకాంత్ బాబు ముఖ్యంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో లేఅవుట్ రెగ్యులైజేషన్ పథకం లక్ష్యాలు, నిబంధనలు, దరఖాస్తు ప్రక్రియ, టెక్నికల్ పర్సన్స్ పాత్రపై పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. టెక్నికల్ పర్సన్స్ లేఅవుట్ దారులకు ఖచ్చితమైన మార్గదర్శనం ఇవ్వాల్సిన బాధ్యతను గుర్తు చేస్తూ, నిబంధనల ప్రకారం మ్యాపులు తయారుచేయడం, అప్లికేషన్లను సమర్థవంతంగా ప్రాసెస్ చేయడం గురించి అధికారులు వివరించారు. జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్ మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరూ ఈ పథకంలో భాగస్వాములవ్వాలన్నారు. అనధికార లేఔట్స్, అక్రమ ఫ్లాట్స్ రెగ్యులైజేషన్ కోసం ప్రభుత్వం మూడు నెలలు గడువు ఇచ్చిందని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. తుడా ఛైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి మాట్లాడుతూ పట్టణాభివృద్ధిలో టెక్నికల్ పర్సన్స్ కీలక పాత్ర పోషిస్తున్నారు. ప్రజలకు చట్టబద్ధమైన భూమి హక్కులు కల్పించే లక్ష్యంతో ప్రభుత్వము తీసుకొచ్చిన పథకం విజయవంతంగా అమలు చేయడానికి సహకరించాలన్నారు. తిరుపతి చుట్టుపక్కల ప్రాంతాలలో అక్రమ లేఔట్స్ అధికమవుతున్నాయని వాటిని ఎప్పటికప్పుడు గుర్తించి తుడా అప్రూవల్ తీసుకునే విధంగా చర్యలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు లైసెన్స్ టెక్నికల్ పర్సన్స్, తుడా అధికారులు, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ

**రామచంద్రపురం, మేజర్‌న్యూస్:** మండలంలో ప్రభుత్వం మంజూరు చేసిన స్మార్ట్ రేషన్ కార్డులను మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు తిరుమలరెడ్డి మండల అధికారులతో కలిసి లబ్ధిదారులకు పంపిణీ చేశారు. రాష్ట్ర అభివృద్ధికి తెలుగుదేశంపార్టీ కట్టుబడి ఉందన్నారు. తిరుపతి జిల్లా రామచంద్రాపురం మండలంలోని కేకేవి.పురం పంచాయతీలో ప్రభుత్వం మంజూరు చేసిన స్మార్ట్ రేషన్ కార్డులను మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు తిరుమలరెడ్డి మండల అధికారితో కలిసి లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ఇచ్చిన సూపర్ సిక్స్ పథకాలే కాకుండా అనేక అభివృద్ధి పనులను కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్నది అన్నారు. మహిళలకు ఉచిత బస్సు పథకం ద్వారా రాష్ట్రంలో మహిళలు ఉచితంగా బస్సులలో ప్రయాణించడం ద్వారా మహిళలందరూ సంతోషంగా ఉండారన్నారు. అలాగే ఈ నెల 30వ తేదీ చంద్రగిరిలో నియోజకవర్గ స్థాయిలో జరిగే స్త్రీశక్తి సభను విజయవంతం చేయాలని మహిళలను కోరారు. ఈ కార్యక్రమంలో సింగల్ విండో అధ్యక్షుడు జనార్దన్ చౌదరి, చిత్తూరు పార్లమెంటరీ ట్రెజరర్ ఈతముక్కల ఉమాపతి నాయుడు, ఎమ్మార్వో మధుసూదన్ రావు, మండల సివిల్ సప్లైస్ డిప్యూటీ తాసిల్దార్ యుగంధర్, మహిళలు పాల్గొన్నారు.



## ప్రజలకు అవసరమైన మౌళిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యతనివ్వండి

**టిడిఆర్ బాండ్లు అర్హులైన వారికి ఇస్తున్నాం**
**గ్రామాల నుంచి వచ్చే ఆదాయం గ్రామాభివృద్ధికే ఖర్చు చేయాలి**
**శెట్టిపల్లి భూముల సమస్య త్వరలో పరిష్కారం..**
**ఆదాయం పెంపుదలకు కొత్త లే అవుట్స్ ఏర్పాటు..**
**పురపాలక శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ**

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** ప్రజలకు అవసరమైన మౌళిక సదుపాయాల కల్పనకు అధికారులు ప్రాధాన్యతనిచ్చి పూర్తి చేస్తున్నారని రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ అన్నారు. సోమవారం ఉదయం తుడా కార్యాలయంలో నగరపాలక సంస్థ, తుడా అధికారులతో అభివృద్ధి పనులు, ప్రజలకు కల్పించాల్సిన వసతులపై మంత్రి నారాయణ సమీక్ష సమావేశం నిర్వహించారు. తుడా టవర్స్ , ప్లాట్స్ , దుకాణాల పై వచ్చే అదాయ, వ్యయాలపై తుడా చైర్మన్ దివాకర్ రెడ్డి, వి.సి., జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్, నగరపాలక సంస్థలో పారిశుద్ధ్యం, సీసీ రోడ్లు, డ్రైనేజీ కాలువలు, కార్మికులకు కల్పించాల్సిన వసతులపై కమిషనర్ ఎన్.మౌర్య వివరించారు. టౌన్ షిప్ లను అభివృద్ధి చేసి తుడా ఆదాయాన్ని పెంచాలని అధికారులను ఆదేశించారు. తుడా ప్రాజెక్ట్ నిర్మాణ పనుల్లో వేగం పెంచాలని అన్నారు. తిరుపతి నగర పాలక సంస్థ పరిధిలో జరుగుతున్న అభివృద్ధి పనుల్లో వేగం పెంచాలని అన్నారు. పక్కా ప్రణాళికతో ముందుకెళ్లి లక్ష్యాన్ని చేరుకోవాలని అధికారులకు సూచించారు. ప్రభుత్వాన్ని తప్పుదారి పట్టించే నివేదికలను ఇవ్వకుండా వాస్తవాలను వివరించి, ప్రజల సమస్యలు పరిష్కరించాలని అన్నారు. నెల్లూరు తరహాలో తిరుపతిలో కూడా రోడ్ల శుభ్రతకు స్వీపింగ్ మిషన్ లను వినియోగించాలని అన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర గ్రీనరీ అండ్ బ్యూటిఫికేషన్ చైర్మన్ సుగుణమ్మ, డిప్యూటీ మేయర్ ఆర్.సి.మునికృష్ణ, డిప్యూటీ కమిషనర్ అమరయ్య, తుడా సెక్రటరీ డాక్టర్ శ్రీకాంత్, సూపరింటెండెంట్ ఇంజినీర్లు కృష్ణారెడ్డి, శ్యాంసుందర్, ఈ.ఈ.లు రవీంద్ర, తులసి కుమార్, గోమతి, పలు విభాగాల అధికారులు పాల్గొన్నారు.



## రాష్ట్రస్థాయి క్రీడలకు ఎంపికైన విద్యార్థులు

**ఎస్ఆర్‌పురం, మేజర్‌న్యూస్:** ఎస్ఆర్ పురం మండలంలోని గంగమ్మ గుడి, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న వీ. రేష్మ , టి.రక్షిత , యం.ఆకాష్ ఆదివారం రామకుప్పం నందు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాల క్రీడా ప్రాంగణంలో జరిగినటువంటి షూటింగ్ బాల్ జిల్లాస్థాయి జూనియర్స్ బాల,బాలికల విభాగంలో అత్యంత అద్భుతంగా రాణించి రాష్ట్రస్థాయికి ఎంపికయ్యారని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కళావతి తెలిపారు. ఎంపికైన విద్యార్థులు సెప్టెంబర్ 13 ,14న నెల్లూరు జిల్లాలోని బుచ్చిరెడ్డిపాలెం లో జరిగే రాష్ట్రస్థాయి టోర్నమెంటులో పాల్గొంటారు.అనంతరం షూటింగ్ బాల్ క్రీడపై ప్రత్యేక శిక్షణను ఇచ్చిన వ్యాయామదర్శకుడు ఏం లోకనాథను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం ,విద్యార్థులు ,కమిటీ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ప్రకృతి పంటలపై రైతులకు మక్కువ చూపండి



**ఎస్ ఆర్ పురం మేజర్ న్యూస్:** ప్రకృతి వ్యవసాయం ద్వారా పండించే వంటింటి పంటలతో ఆరోగ్యం ఉంటుందని డిజిటల్ ఇంటన్స్ సీ. రేవతి తెలిపారు. సోమవారం ఎస్ ఆర్ పురం మండలం అభివృద్ధి కార్యాలయం ఆవరణంలో ప్రకృతి వ్యవసాయం పంటలతో వివిధ రకాల కూరగాయలు విక్రయ కేంద్రాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా పలువురు రైతులకు ప్రకృతి వ్యవసాయం ద్వారా వివిధ పంటలను, కూరగాయలను పండించడానికి సంసిద్ధం చేయాలని ఆర్టికల్చర్ సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ సీఎన్ అఫ్ , డిజిటల్ ఇంటర్నన్ రేవతి, ఐ సి ఆర్ పి సౌందర్య, భాస్కర్ రెడ్డి, తదిత రైతులు పాల్గొన్నారు.

## అట్టహాసంగా జేడి జగన్ జన్మదిన వేడుకలు

**రామచంద్రపురం మేజర్ న్యూస్** చిత్తూరు పార్లమెంటరీ తెలుగుదేశం పార్టీ కార్యదర్శి జెడి జగన్ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. తెలుగుదేశం పార్టీ లో చురుకుగా పనిచేసే వ్యక్తి జెడి జగన్ అని చిత్తూరు పార్లమెంటరీ తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి చిన్నబాబు అన్నారు.రామచంద్రాపురం మండలం నెత్తి కుప్పం గ్రామానికి చెందిన చిత్తూరు తెలుగుదేశం పార్టీ కార్యదర్శి జెడి జగన్ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా పలువురు తెలుగు దేశం పార్టీ నాయకులు కార్యకర్తలు జెడి జగన్ కు శాలువా కప్పి, కేక్ కట్ చేసి పలువురికి పంచిపెట్టారు. ఈ సందర్భంగా చిత్తూరు పార్లమెంటరీ తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి చిన్నబాబు మాట్లాడుతూ తెలుగు దేశం పార్టీలో అందరిని కలుపుకొని పోయే వ్యక్తి జెడి జగన్ అన్నారు. ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికలలో జెడి జగన్ చురుగ్గా పాల్గొన్నారు. శ్రీ వెంకటేశ్వర స్వామి ఆశీస్సులతో ఆయురారోగ్యాలతో ఉండాలంటూ కోరుకున్నారు. ఈ జన్మదిన వేడుకలు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు తిరుమలరెడ్డి, సింగల్ విండో అధ్యక్షుడు జనార్దన్ చౌదరి, తెలుగుదేశం పార్టీలో ఉపాధ్యక్షుడు తానికొండ మురళీమోహన్, జయ చంద్ర నాయుడు, ఆ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.




# హెచ్చరిక బోర్డులు సైతం పీకేసి సాగుచేసిన ఆక్రమణదారులు!



**చౌడేపల్లి రూరల్ మేజర్ న్యూస్:** మండలంలోని కాటిపేరి గ్రామ పంచాయతీ నందు చెరువు ఆక్రమణ గురించి పీజీఆర్ఎస్ లో జి.కుమార్ రెడ్డి ఫిర్యాదు చేశారు. దానిని అనుసరించి మండల రెవెన్యూ సిబ్బంది సర్వే చేయగా చెరువు 20 సెంట్లు 195 సర్వేనెంబర్ నందు వంక పరంబోకు 56 సెంట్లు ఆక్రమించుకొని అందులో పెద్ద పెద్ద బావులు తవ్వి చెరువుకి నీరు చేరకుండా నిలుపుదల చేశారు. సదరు గ్రామానికి చెందిన గంగిరెడ్డి గారి గంగిరెడ్డి కుమారులైన జి అమర్నాథ్ రెడ్డి, జి రాజారెడ్డి ,జి చంద్రారెడ్డి అనువారు రెవిన్యూ సిబ్బంది అమర్చిన శిలాఫలకమును తొలగించి పోలీస్ సిబ్బంది సంఘటన స్థలం పరిశీలించి నిలుపుదల చేయాలని ఎంతవారించిననూ, ఆక్రమణదారులు పెడ చెవిన వరినాట్లు వేశారు. ఈ విషయంలో ఉన్నతాధికారులు చొరవ చూపి వెంటనే ఆక్రమణదారులపై చట్టరిత్యా చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుచున్నారు. దౌర్జన్యముగా చెరువాక్రమణ చేసి వరి పైరు సాగు చేయుచున్నారు. రెవిన్యూ సిబ్బంది అమరచన శిలాఫలకమను తొలగించిన చెరువును ఆక్రమించిన చౌడేపల్లి మండల తహసిల్దార్ కానీ, గ్రామ రెవెన్యూ అధికారి గాని ఎలాంటి చర్యలు లేవు, సదరు ఆక్రమణ దారులపై రెవిన్యూ సిబ్బంది కి పిర్యాదు చేయగా తాహాశిల్దార్ తో పాటు, వి. ఆర్. ఓ మల్లికార్జున రెడ్డి,

## శాంతిపురంలో అన్నా కాంటీన్ నిర్మాణానికి భూమి పూజ



**శాంతిపురం మేజర్ న్యూస్** శాంతిపురం లో అన్నా క్యాంటీన్ నిర్మాణానికి సోమవారం ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుప్పం ముద్దుబిడ్డ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆశీస్సులతో శాంతిపురం లో 65 లక్షల రూపాయలతో అన్నా క్యాంటీన్ నిర్మిస్తున్నట్టు తెలిపారు. పేదలకు,రోజువారి కూలీలకు ఐదు రూపాయలకే నాణ్యమైన భోజనం అందించాలని పేదవాడి ఆకలి తీర్చేందుకే అన్న క్యాంటీన్ల ఏర్పాటు అని అన్నారు.గత వైసిపి ప్రభుత్వంలో అన్న క్యాంటీన్లను నిర్వీర్యం చేసి పేదవాడి కడుపు కొట్టారని అన్నారు.ఇప్పటి వరకు పట్టణాలకు,జిల్లా కేంద్రాలకు పరిమితమైన అన్న క్యాంటీన్ల ను మండల కేంద్రాల్లో ఏర్పాటు చేయాలన్న సదుద్దేశంతో అన్నా క్యాంటీన్ నిర్మాణం చేస్తున్నట్టు తెలిపారు. కుప్పం నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేయడమే నారా చంద్రబాబు నాయుడు యొక్క ఆశయం అన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీఎస్ఆర్టీసీ వైస్ చైర్మన్ పిఎస్ మణిరత్నం, హుడా చైర్మన్ డాక్టర్ సురేష్ బాబు, టీటీడీ బోర్డు డైరెక్టర్ వైద్యం శాంతారం, విశ్వనాథ్ నాయుడు, ఉదయ్ కుమార్, విజయరామిరెడ్డి,గోపాల్, మహిళ నేతలు మరియు పలువురు ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## బోయకొండ గంగమ్మ ఆలయ పాలకమండలికి గంపల గంగరాజు దరఖాస్తు



**చౌడేపల్లి రూరల్ మేజర్ న్యూస్:** ఉమ్మడి చిత్తూరు జిల్లా పుంగనూరు నియోజకవర్గ చౌడేపల్లి మండలంలో ఉన్న ప్రముఖ పుణ్యక్షేత్రం బోయకొండ గంగమ్మ ఆలయ పాలకమండలికి దీజ, సంఘాలు బలపరిచినటువంటి వ్యక్తి సీనియర్ బీసీ నాయకులు గంపల గంగరాజు ఈరోజు దరఖాస్తు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీసీ ,ఎస్సీ ,ఎస్టీ నాయకులు చిత్తూరు జిల్లా అధ్యక్షులు ఓ బి సి విద్యార్థి సంక్షేమ సంఘం వెంకట్ యాదవ్ మాట్లాడుతూ ఏ పార్టీ అధికారంలోకి వచ్చినా కూడా బీసీ లకు సముచిత స్థానం కల్పించడం లేదని , ఈసారి కచ్చితంగా బోయకొండ చైర్మన్ పదవి బీసీలకు కేటాయించాలని ప్రభుత్వాలను డిమాండ్ చేయడం జరిగింది.

## స్మార్ట్ రైస్ కార్డులు పంపిణీ చేసిన జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్

**తిరుపతి బ్యూరో, మేజర్ న్యూస్:** రాష్ట్రంలో చౌక దుకాణాల ద్వారా పారదర్శకంగా నిత్యావసర సరుకులు పొందుట కోసం స్మార్ట్ రైస్ కార్డులు ఎంతగానో ఉపయోగపడతాయని జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్ తెలిపారు. సోమవారం స్థానిక తిరుపతి అర్బన్ లో జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్ జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి తో కలిసి లబ్ధిదారుల ఇంటి వద్దకు వెళ్లి వారికి స్మార్ట్ రైస్ కార్డులను పంపిణీ చేశారు. జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ.. ఈ స్మార్ట్ రైస్ కార్డు వలన చాలా ప్రయోజనాలు ఉన్నాయని పారదర్శకంగా నిత్యవసర సరుకులు అందించాలని ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని తీసుకురావడం జరిగిందని తెలిపారు. తిరుపతి జిల్లాల్లో 5, 80, 120 స్మార్ట్ రైస్ కార్డులు పంపిణీ చేయడం జరుగు తుందన్నారు. ఈ స్మార్ట్ రైస్ కార్డు లోని క్యూఆర్ కోడ్ కు స్కాన్ చేసి ఏ రోజు చౌక దుకాణం వెళ్లారు, ఏ సరుకులు తెచ్చుకున్నారు అన్ని వివరాలు తెలుసుకోవచ్చున్నారు. సాంకేతికత పరిజ్ఞానంతో కార్డు అనుసంధానమై ఉన్నందున దుర్వినియోగం చేసే అవకాశం ఉండదని తెలిపారు. కావున ప్రతి ఒక్కరు అవకాశాన్ని సద్విని యోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డి ఎస్ ఓ శేషాచలం రాజు, తహసిల్దారు సురేష్ బాబు, జయరాజ్ , ప్రజలు పాల్గొన్నారు.

### వినాయక చవితి పర్వదినం సందర్భంగా

## స్విమ్స్ లో ఓ.పి ఓ.టి. లకు సెలవు

**తిరుపతి బ్యూరో, మేజర్ న్యూస్ :** శ్రీ వేంకటేశ్వర వైద్య విజ్ఞాన సంస్థ (స్విమ్స్) కు వినాయక చవితి పండుగ సందర్భంగా 27.08.2025 వ తేది (బుధవారం) రోజున ఓ.పి. ఓ.టి.లకు సెలవు దినంగా ప్రకటించినారు.స్విమ్స్ అత్యవసర విభాగపు (క్యాజువాలిటీ) సేవలు యదాతధంగా కొనసాగుతాయని స్విమ్స్ సంచాలకులు ఉపకులపతి డా. ఆర్.వి. కుమార్ ఒక ప్రకటనలో తెలియచేశారు.

# కన్నలి గ్రామంలో స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ

**తొట్టంబేడు మేజర్ న్యూస్:** శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి ఆదేశాల మేరకు తొట్టంబేడు మండలం కన్నలి గ్రామంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పిలుపు మేరకు స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు కన్నలి ప్రతాప్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. కన్నలి గ్రామస్తులకు రేషన్ కార్డులు పంపిణీ చేస్తూ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలు గురించి తెలియజేశారు. స్మార్ట్ రేషన్ కార్డులు సంక్షేమ పథకాలకు ఉపయోగపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

